RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషణనేత్రం

ఎడిటర్ : గొల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 122 | మంగళవారం 8 సెప్టెంబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

### ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలపై

# అసెంబ్లీలో దుమారం

- కేసీఆర్ క్షమాపణ చెప్పాలి.. మధును డిస్మిస్ చేయాలి
- స్పీకర్ చైర్‌ను అవమానిస్తే స్పందించాల్సిన అవసరం బీజేపీకి లేదా
- ఇది స్పీకర్ చైర్ గౌరవానికి సంబంధించిన విషయం
- ఇది 4 కోట్ల మంది తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానం
- దూషించాలని కేసీఆరే పురిగొల్పి పంపించారు
- సభ్య సమాజానికే జరిగిన అవమానం ఇది
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



2 లో..

శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలపై అసెంబ్లీలో దుమారం చెలరేగింది. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ.. చీకటి మిత్రులను కాపాడేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో చర్చలు జరిగిన తర్వాతే నిర్ణయాలు జరుగుతాయని.. నిర్ణయాలు జరిగిన తర్వాత చర్చలు జరగవని స్పష్టం చేశారు. అన్ని అంశాలపై చర్చకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. బీజేపీ లేవనెత్తిన అంశాలపైనా చర్చ జరుగుతుందన్నారు. స్పీకర్ చైర్‌ను అవమానిస్తే స్పందించాల్సిన అవసరం బీజేపీకి లేదా అని ప్రశ్నించారు. సభ్యుల హక్కులను కాపాడే స్పీకర్‌ను అవమానించారని మండిపడ్డారు. అత్యంత అవమానకరంగా స్పీకర్‌నుద్దేశించి మాట్లాడితే.. ఇంతకంటే చర్చకు ప్రాధాన్యమున్న అంశం ఇంకేముంటుందని సీఎం అడిగారు. ఇది స్పీకర్ చైర్ గౌరవానికి సంబంధించిన విషయంగా చెప్పుకొచ్చారు. సభాపతి గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బీఆర్ఎస్ వేసిన అపవాదు, దుర్మార్గాలను బీజేపీ ఎందుకు కాపాడుతోందని ప్రశ్నించారు. సమాజం తలదించుకునేలా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఇవాళ తెలంగాణకు చీకటిరోజని అన్నారు.



### ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలు..

## అసెంబ్లీ స్పీకర్ భావోద్వేగం

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం. ఈ వ్యాఖ్యలపై స్పీకర్ మనస్తాపం వ్యక్తం చేశారు. స్పీకర్‌ను కలిసి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సంఘీభావం తెలిపారు.అయితే, స్పీకర్‌పై తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేసిన వీడియోను సీఎంవో విడుదల చేసింది. ఈ క్రమంలోనే తాతా మధుపై చర్యలకు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. సభ నుంచి తాతా మధును బహిష్కరించే యోచనలో చైర్మన్ ఉన్నారు.అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను అవమానించేలా బీఆర్ఎస్ సభ్యులు మాట్లాడారని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

2



### ఉద్యోగాల పేరుతో మోసం..

## యూట్యూబర్ నందన అరెస్ట్

యూట్యూబర్ నందనను శంషాబాద్ ఎయిర్‌పోర్టు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నందనపై లుక్‌అవుట్ నోటీసులు జారీ కావడంతో శంషాబాద్ ఎయిర్‌పోర్టులో తనను గుర్తించారు. ఎయిర్‌పోర్టులో ఆమెను అదుపులోకి తీసుకున్న అనంతరం ఇబ్రహీంపట్నం పోలీసులకు.. ఆర్‌జీఐఏ పోలీసులు అప్పగించారు. లండన్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ భారీగా డబ్బులు వసూలు చేసినట్లు నందన దంపతులపై ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే పలువురు బాధితులు పోలీసులను ఆశ్రయించినట్లు సమాచారం.

2



### స్పీకర్‌పై తాతా మధు వ్యాఖ్యలు

## సరికాదు.. బీజేపీ ఎమ్మెల్యేలంతా ఖండిస్తున్నాం: ఏలేటి

అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలపై బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్పందించారు. ఈరోజు (సోమవారం) శాసనసభలో మాట్లాడుతూ.. స్పీకర్‌పై ఎమ్మెల్సీ తాత మధు అలా మాట్లాడటం సరికాదన్నారు. మధు మాట్లాడిన భాషను బీజేపీ ఎమ్మెల్యేలమంతా ఖండిస్తున్నామని చెప్పారు. అపోజిషన్ లీడర్ కేసీఆర్ కూడా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.





జర్నలిస్టుల ఉద్యమనేత, ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ సలహాదారు,
తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీ కె. శ్రీనివాసరెడ్డి సార్ గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం మీరు చేస్తున్న కృషి మరింత కొనసాగాలని, మిమ్ముల్ని మీ కుటుంబాన్ని ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల సంతోషంగా ఉంచాలని యేసుక్రీస్తు ప్రభువు సన్నిధిలో ప్రార్దిస్తున్నాను ఆమేన్
మీ నాయకత్వంలో మీడియా రంగం మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటూ
జన్మదిన శుభాకాంక్షలు సార్

మీ
అభిమాన శిష్యుడు
గోళ్ళ రమేష్ అన్వేషనేత్రం ఎడిటర్ సీనియర్ జరలిస్ట్
తెలంగాణ రాష్ట్ర చిన్న మధ్యతరహా పత్రికల రాష్ట్ర ఉపాధ్యక్షుడు


### స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు..

## ఎమ్మెల్సీపై చర్యలకు సిద్ధమవుతున్న మండలి చైర్మన్

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో స్పీకర్‌పై మధు అనుచిత వ్యాఖ్యల వీడియోను సీఎంవో విడుదల చేసింది. తాతా మధుపై చర్యలకు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సిద్ధమవుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఖమ్మం స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా తాతా మధు కొనసాగుతున్న విషయం తెలిసిందే.

2



### కేసీఆర్ పాదయాత్ర చేస్తే ప్రజలు

## నవ్వుతారు: మంత్రి ఉత్తమ్

మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పాదయాత్ర చేస్తే ప్రజలు నవ్వుతారని సెటైర్లు గుప్పించారు. కూలిపోయిన కాళేశ్వరం దగ్గరకు సిగ్గు లేకుండా ఎలా పోతారు.? అని ప్రశ్నించారు. ఈరోజు (సోమవారం) అసెంబ్లీ మీడియా హాల్లో మంత్రి ఉత్తమ్ చిట్‌చాట్ చేశారు. నీళ్ల సమస్యకు రెండే కారణాలు ఉన్నాయని తెలిపారు.

# ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలు.. అసెంబ్లీ స్పీకర్ భావోద్వేగం

హైదరాబాద్,

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం. ఈ వ్యాఖ్యలపై స్పీకర్ మనస్తాపం వ్యక్తం చేశారు. స్పీకర్‌ను కలిసి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సంఘీభావం తెలిపారు. అయితే, స్పీకర్‌పై తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేసిన వీడియోను సీఎంవో విడుదల చేసింది. ఈ క్రమంలోనే



తాతా మధుపై చర్యలకు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. సభ నుంచి తాతా మధును బహిష్కరించే యోచనలో చైర్మన్ ఉన్నారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను అవమానించేలా బీఆర్ఎస్ సభ్యులు మాట్లాడారని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పీకర్ వ్యవస్థపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్పీకర్ గౌరవాన్ని కాపాడే బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. బీజేపీకి కూడా బాధ్యత ఉందని చెప్పారు. బీజేపీ నేతలు సభకు సహకరించాలని కోరారు. స్పీకర్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతామధు అవమానించడంపై బీజేపీ వైఖరి చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ సభ్యులు సభలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ రూల్స్ పాటించలేదని.. ఇప్పుడు ప్రతిపక్షంలోనూ రూల్స్ పాటించట్లేదని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆగ్రహించారు.

# ఉద్యోగాల పేరుతో మోసం.. యూట్యూబర్ నందన అరెస్ట్

హైదరాబాద్,

యూట్యూబర్ నందనను శంషాబాద్ ఎయిర్‌పోర్టు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నందనపై లుక్‌అవుట్ నోటీసులు జారీ కావడంతో శంషాబాద్ ఎయిర్‌పోర్టులో తనను గుర్తించారు. ఎయిర్‌పోర్టులో ఆమెను అదుపులోకి తీసుకున్న అనంతరం ఇబ్రహీంపట్నం పోలీసులకు.. ఆర్‌జీఐఏ పోలీసులు అప్పగించారు. లండన్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ భారీగా డబ్బులు వసూలు చేసినట్లు నందన దంపతులపై ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే పలువురు బాధితులు పోలీసులను ఆశ్రయించినట్లు సమాచారం. బాధితుల ఫిర్యాదుతో పోలీసులు రంగంలోకి దిగారు. ఈ క్రమంలోనే యూట్యూబర్ నందనను శంషాబాద్ ఎయిర్‌పోర్టు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఉద్యోగాల పేరుతో పలువురి నుంచి డబ్బులు వసూలు చేసిన వ్యవహారంలో పోలీసులు సీరియస్‌గా దర్యాప్తు చేపట్టారు. నందనపై ఉన్న కేసులు, లుక్‌అవుట్ నోటీసుల ఆధారంగా తదుపరి చర్యలకు పోలీసులు సిద్ధమయ్యారు.

# స్పీకర్‌పై తాతా మధు వ్యాఖ్యలు సరికాదు.. బీజేపీ ఎమ్మెల్యేలంతా ఖండిస్తున్నాం: ఏలేటి

హైదరాబాద్,

అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలపై బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్పందించారు. ఈరోజు(సోమవారం) శాసనసభలో మాట్లాడుతూ.. స్పీకర్‌పై ఎమ్మెల్సీ తాత మధు అలా మాట్లాడటం సరికాదన్నారు. మధు మాట్లాడిన భాషను బీజేపీ ఎమ్మెల్యేలమంతా ఖండిస్తున్నామని చెప్పారు. అపోజిషన్ లీడర్ కేసీఆర్ కూడా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తాత మధు కావాలని అలా మాట్లాడారా? లేక ఎవరైనా మాట్లాడించారా? అని ప్రశ్నించారు. ఈ వ్యవహారానికి సంబంధించి తాతా మధును బర్తరఫ్ చేయాలన్నారు. 22ఈా పై స్వయంగా మంత్రి క్షమాపణలు చెప్పారని... 22 ఏ నెపాన్ని అధికారులపై మోపుతామంటే ఊరుకోమని ఏలేటి అన్నారు. సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపిస్తామని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇస్తే ఆందోళన విరమిస్తామని వెల్లడించారు. దీనిపై సమాధానం చెప్పకుండా ఏదేదో మాట్లాడుతున్నారని.. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. ధరణిపై ఫోరెన్సిక్ ఆడిట్ జరిగిందా అని ప్రశ్నించారు. ఒకవేళ జరిగితే పబ్లిక్ డొమైన్‌లో ఎందుకు పెట్టలేదని ప్రశ్నిస్తూ.. ఆ నివేదికలను బయటపెట్టాలని ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# అక్క చీర లాగితే తమ్ముడు ఊరుకుంటాడా: హరీశ్ రావు

హైదరాబాద్,

తెలంగాణ అసెంబ్లీ గేటు వద్ద మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డి చీరను పోలీసులు లాగారంటూ బీఆర్ఎస్ ఆరోపణలు గుప్పిస్తోంది. ఈ అంశంపై మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఇది బ్లాక్ డే అని అన్నారు. చీర లాగి సునీతా లక్ష్మారెడ్డిని అవమానించారని మండిపడ్డారు. 'మా చెల్లెమ్మ చీర లాగితే ఆవేశం రాదా.. అక్క చీర లాగితే తమ్ముడు చూస్తూ ఊరుకుంటాడా' అని ప్రశ్నించారు. అంతే కాకుండా, పోలీసులు సబితా ఇంద్రారెడ్డి గొంతు నులిమారని... జగదీష్‌రెడ్డిని కిందపడేసి తొక్కారని చెప్పారు. తమ టీషర్టులపై అభ్యంతరకర నినాదాలు లేవని వెల్లడించారు. నిరసన టీషర్టులతో రాహుల్, ప్రియాంక పార్లమెంట్‌కు వెళ్లలేదా అని ప్రశ్నించారు. వారికో న్యాయం.. మాకో న్యాయమా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షం లేకుండానే చర్చ జరపాలని చూస్తున్నారంటూ హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

# ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలపై అసెంబ్లీలో దుమారం

## కేసీఆర్ క్షమాపణ చెప్పాలి.. మధును డిస్మిస్ చేయాలి

## స్పీకర్ చైర్‌ను అవమానిస్తే స్పందించాల్సిన అవసరం బీజేపీకి లేదా

## ఇది స్పీకర్ చైర్ గౌరవానికి సంబంధించిన విషయం

## ఇది 4 కోట్ల మంది తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానం

## దూషించాలని కేసీఆరే పురిగొల్పి పంపించారు

## సభ్య సమాజానికే జరిగిన అవమానం ఇది

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలపై అసెంబ్లీలో దుమారం చెలరేగింది. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ.. చీకటి మిత్రులను కాపాడేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో చర్చలు జరిగిన తర్వాతే నిర్ణయాలు జరుగుతాయని.. నిర్ణయాలు జరిగిన తర్వాత చర్చలు జరగవని స్పష్టం చేశారు. అన్ని అంశాలపై చర్చకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. బీజేపీ లేవనెత్తిన అంశాలపైనా చర్చ జరుగుతుందన్నారు. స్పీకర్ చైర్‌ను అవమానిస్తే స్పందించాల్సిన అవసరం బీజేపీకి లేదా అని ప్రశ్నించారు. సభ్యుల హక్కులను కాపాడే స్పీకర్‌ను అవమానించారని మండిపడ్డారు. అత్యంత అవమానకరంగా స్పీకర్‌నుద్దేశించి మాట్లాడితే.. ఇంతకంటే చర్చకు ప్రాధాన్యమున్న అంశం ఇంకేముంటుందని సీఎం అడిగారు. ఇది స్పీకర్ చైర్ గౌరవానికి సంబంధించిన విషయంగా చెప్పుకొచ్చారు. సభాపతి గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బీఆర్ఎస్ వేసిన అపవాదు, దుర్మార్గాలను బీజేపీ ఎందుకు కాపాడుతోందని ప్రశ్నించారు. సమాజం తలదించుకునేలా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఇవాళ తెలంగాణకు చీకటిరోజని అన్నారు. ఇది 4 కోట్ల మంది తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానమని తెలిపారు. దూషించాలని కేసీఆరే పురిగొల్పి పంపించారని ఆరోపించారు. సభ్య సమాజం సహించలేని భాష మాట్లాడారంటూ సీఎం వ్యాఖ్యానించారు. సభాపతిని దూషించడం అందరికీ అవమానకరమన్నారు. స్పీకర్‌పై అభ్యంతరకరంగా మాట్లాడిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధును సమర్థించాలని బీజేపీ చూస్తోందా అని ప్రశ్నించారు. అందరం ముక్తకంఠంతో ఖండించాల్సిన సమయమిది అని చెప్పుకొచ్చారు. ఈ విషయంలో రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలని సూచించారు. దళిత వ్యక్తిని ప్రతిపక్ష నేతగా చూడలేకపోతున్నారని సీఎం అన్నారు. బీఆర్ఎస్ దళిత వ్యతిరేక ఆలోచనను సరిదిద్దకపోతే భవిష్యత్ తరాలు ఈ సభను క్షమించవన్నారు. ఈ రకమైన అవమానం ఎప్పుడూ, ఎక్కడా జరగలేదని వ్యాఖ్యానించారు. ఈ అంశానికి సంబంధించి



రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాదు.. సభ్య సమాజానికే జరిగిన అవమానం ఇది అని ముఖ్యమంత్రి అన్నారు. ఇవాళ తెలంగాణ ఆత్మగౌరవానికే గాయమైందని.. స్పీకర్‌పై అత్యంత అసభ్యకరంగా మాట్లాడారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక దళిత వ్యక్తిని సీఎం చేస్తానని, దళితులకు 3 ఎకరాలు ఇస్తామని చెప్పి కేసీఆర్ మోసం చేశారని మండిపడ్డారు. దళిత ఉప ముఖ్యమంత్రిని బర్తరఫ్ చేసిన ఘనత కేసీఆర్‌ది అంటూ కేసీఆర్ తక్షణమే క్షమాపణ చెప్పాలని సీఎం డిమాండ్ చేశారు. స్పీకర్ చైర్‌ను అభ్యంతరకర భాష మాట్లాడిన ఎమ్మెల్సీ తాతా మధును బీఆర్ఎస్ డిస్మిస్ చేయాలన్నారు. తాతా మధుతో రాజీనామా చేయించాలని.. లేకపోతే బర్తరఫ్ చేయాలన్నారు. తాము ఏం మాట్లాడినా వెనుక కేసీఆర్ ఉన్నారని బీఆర్ఎస్ నేతలు ఇష్టానుసారం మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు.. ఎమ్మెల్సీపై చర్యలకు సిద్ధమవుతున్న మండలి చైర్మన్

హైదరాబాద్,

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో స్పీకర్‌పై మధు అనుచిత వ్యాఖ్యల వీడియోను సీఎంవో విడుదల చేసింది. తాతా మధుపై చర్యలకు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సిద్ధమవుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఖమ్మం స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా తాతా మధు కొనసాగుతున్న విషయం తెలిసిందే. సభ నుంచి తాతా మధును బహిష్కరించే యోచనలో మండలి చైర్మన్ ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. మధు వ్యవహారంపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, ఈ వ్యాఖ్యలను స్పీకర్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తీవ్రంగా ఖండించారు.

తాతా మధుపై చర్యలు తీసుకోవాల్సిందే: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

తాతా మధుపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సీరియస్ అయ్యారు. ఆయనపై చర్యలు తీసుకోవాల్సిందేనని డిమాండ్ చేశారు. అసెంబ్లీకి సుప్రీం స్పీకర్.. స్పీకర్‌ను ఎవరు తిట్టినా తప్పేనని చెప్పారు. స్పీకర్ సభకు అధిపతి అని.. ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైనది కాదని అన్నారు. ఏమీ అనకపోయినా తనను, సంపత్‌ను సస్పెండ్ చేశారని తెలిపారు. స్పీకర్‌పై అనుచితంగా మాట్లాడితే క్షమించకూడదని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హెచ్చరించారు.

తాత మధు సభ్యత్వం రద్దు చేయాలి: మంత్రి సీతక్క

అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ధూషించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని తెలంగాణ మంత్రి సీతక్క డిమాండ్ చేశారు. స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమని పేర్కొన్నారు. తాత మధును ఆ పార్టీ నుంచి బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ తక్షణం బహిష్కరించాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు.

తాత మధుపై చర్యలు తీసుకోవాలి: ఎంపీ మల్లు రవి

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాత మధుపై చర్యలు తీసుకోవాలని ఎంపీ మల్లు రవి డిమాండ్ చేశారు. ఎస్సీ స్పీకర్‌పై మధు అనుచిత వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని పట్టుబట్టారు. ఈ విషయంపై శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి లేఖ రాస్తానని అన్నారు. ఇవి దళితులపై జరుగుతున్న దాడులని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు స్పందించి పార్టీ పరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీ మల్లు రవి డిమాండ్ చేశారు.

ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సీరియస్

ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సీరియస్ అయ్యారు. ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నిరసనలో మధు అభ్యంతరకరంగా మాట్లాడటంపై ధ్వజమెత్తారు. మరోసారి ఎన్నికల్లో పోటీ చేయకుండా.. చర్యలు తీసుకోవాలని, సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు.

దళితులను తాతా మధు అవమానించారు:అద్దంకి దయాకర్

దళితులను తాతా మధు అవమానించారని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ పదవి నుంచి తాతా మధును తొలగించాలని డిమాండ్ చేశారు. దళితులంటే బీఆర్ఎస్‌కు చిన్నచూపు అని విమర్శించారు. ఆయన మాట్లాడిన మాటలను కేసీఆర్, కేటీఆర్‌పై వాడితే ఎలా ఉంటుంది? అని ప్రశ్నించారు. సభకు వచ్చి కేసీఆర్ క్షమాపణలు చెప్పాలని అద్దంకి దయాకర్ డిమాండ్ చేశారు.

స్పీకర్‌కు తాతా మధు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి: ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిన్న ఎర్రవల్లి ఫాంహౌస్‌లో సమావేశం పెట్టి నేర్పించింది ఇదేనా? అని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ప్రశ్నించారు. స్పీకర్‌ని దూషించినందుకు తాతా మధు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే కేసీఆర్ కావాలనే ఇలా మాట్లాడించారని అనుకోవాల్సి వస్తుందని ధ్వజమెత్తారు.

# రాంచందర్‌రావు అరెస్ట్.. తోపులాట.. ఉద్రిక్తత

హైదరాబాద్,

తెలంగాణ అసెంబ్లీ ముట్టడికి యత్నించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావును పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో అక్కడ తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈరోజు(సోమవారం) ఉదయం నుంచి దశలవారీగా అసెంబ్లీ ముట్టడికి వస్తున్న బీజేపీ శ్రేణులను పోలీసులు ఎప్పటికప్పుడు అరెస్ట్ చేస్తున్నారు. వరుసగా అసెంబ్లీ ముట్టడికి కమలం పార్టీ నేతలు రావడంతో అక్కడ గందరగోళ పరిస్థితి నెలకొంది. మరోసారి అసెంబ్లీ ముట్టడికి బీజేపీ యత్నించడంతో.. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు సహా పలువురు కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రాంచందర్‌రావు అరెస్ట్ సందర్భంలో తోపులాట చోటు చేసుకుంది. దీంతో గన్‌పార్క్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. బీజేపీ తెలంగాణ చీఫ్‌ను పోలీసులు తీసుకెళ్లకుండా రోడ్డుపై పడుకుని మరీ బీజేవైఎం నేతలు నిరసనకు దిగారు. రాంచందర్ రావును తీసుకెళ్తున్న పోలీస్ వాహనంపైకి బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ కుండే ఎక్కడంతో.. వెంటనే పోలీసులు అతడిని లాగి పడేశారు. ఆ వెంటనే పలువురు కార్యకర్తలు కారుకు అడ్డంగా పడుకున్నారు. పోలీసులు వారిని చెదరగొట్టి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని అక్కడి నుంచి తీసుకెళ్లేందుకు యత్నించారు. దీంతో అసెంబ్లీ వద్ద బీజేపీ నేతలు, పోలీసుల మధ్య తోపులాట జరిగింది. ఈ క్రమంలో ఇద్దరు కార్యకర్తలకు చేతులు విరగగా, పలువురు కార్యకర్తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు యత్నిస్తున్నారు. వరుసగా బీజేపీ నేతల ముట్టడితో అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో హైటెన్షన్ నెలకొంది.

# కేసీఆర్ పాదయాత్ర చేస్తే ప్రజలు నవ్వుతారు: మంత్రి ఉత్తమ్

హైదరాబాద్,

మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పాదయాత్ర చేస్తే ప్రజలు నవ్వుతారని సెటైర్లు గుప్పించారు. కూలిపోయిన కాళేశ్వరం దగ్గరకు సిగ్గు లేకుండా ఎలా పోతారు.? అని ప్రశ్నించారు. ఈరోజు (సోమవారం) అసెంబ్లీ మీడియా హాల్లో మంత్రి ఉత్తమ్ చిట్‌చాట్ చేశారు. నీళ్ల సమస్యకు రెండే కారణాలు ఉన్నాయని తెలిపారు. కేసీఆర్, ఎల్‌నినో రెండు కారణాలతోనే నీళ్ల సమస్యలు వచ్చాయని పేర్కొన్నారు.

**కేసీఆర్ ఇంట్లో పడుకుంటే బెటర్..**

నీళ్ల విషయంలో కేసీఆర్‌కి నాలెడ్జ్ లేదని మంత్రి ఉత్తమ్ విమర్శించారు. కేసీఆర్ ఇంట్లో పడుకుంటే బెటర్ అని హితవు పలికారు. అసభ్య వ్యాఖ్యల విషయంలో కేసీఆర్‌దే తప్పు అని చెప్పారు. కేసీఆర్ అనుచితంగా మాట్లాడినప్పుడు హీరోలాగా ఫీల్ అయ్యారని వ్యంగ్యంగా మాట్లాడారు. కేసీఆర్ మాట్లాడిన భాషను ఆయనపై ఉపయోగిస్తే నానా యాగీ ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. ఇరిగేషన్ విషయంలో కేసీఆర్ తప్పులు చేశారని విమర్శించారు. ఇరిగేషన్ శాఖను నాశనం చేసింది కేసీఆరే అని విమర్శించారు. లక్ష కోట్ల రూపాయలు పెట్టి కాళేశ్వరం కట్టారని అన్నారు. ఈ ప్రాజెక్టు సరిగా కడితే ఈ సమస్య ఉండకపోయేది కదా అని నిలదీశారు. బీజేపీకి సరెండర్ అయితే తామేం చేస్తామని వెల్లడించారు. ఎస్ఎల్‌బీసీ పూర్తి చేయడానికి అడ్డుకుంది ఎవరు? అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు.

# సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ వచ్చేవరకు పోరాడుతాం

**ఆటోనగర్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా ర్యాలీ, దీక్ష**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్:07( అన్వేషనేత్రం):**

ప్రభుత్వం ముందుగా ప్రకటించిన విధంగా బుల్లెట్ ట్రైన్ సూర్యాపేట మీదుగా వెళ్లే వరకు ఆటోనగర్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోరాడుతామని ఆ సంఘం అధ్యక్షులు రాందేని అదినారాయణ అన్నారు.బుల్లెట్ ట్రైన్ సాధన రిలే నిరాహార దీక్షలో సోమవారం 25వ రోజు కూర్చున్నారు. ఈ సందర్భంగా మానస నగర్ నుండి ఖమ్మం క్రాస్ రోడ్డు డిమార్ట్ రాఘవ ప్లాజా నల్లాల భావి ఈద్గా రోడ్డు మీదుగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించి బుల్లెట్ ట్రైన్ ఉద్యమం కు25 సంపూర్ణ మద్దతు ఇస్తున్నామనివారన్నారు. 25 రోజు దీక్షలో కూర్చున్న ఆటోనగర్ మెకానిక్







అసోసియేషన్ నాయకులు ఆటోనగర్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షులు రాందేని ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి గుగులోతు సోమ్లా నాయక్, ఉపాధ్యక్షులు దేశోజు యాదగిరి, కోశాధికారి ఎస్, కె సలీం, కార్యదర్శి కడారి వెంకన్న, సహాయ కార్యదర్శి దీకొండ మల్లయ్య, ఎస్ కె, జానీ, చిలుకూరి శివాజీ, పామిశెట్టి బాలశౌరి, ఎస్ కె పెద్ద మస్తాన్, పందిరిపల్లి శ్రీనివాసరావు, కుంచారపు నాగిరెడ్డి, గంపల బాలయ్య, బి,సంపత్ కుమార్, బంధనాదం, రాజు, పరుచూరి చక్రవర్తి, టీవీఎస్ రమేష్, సతీష్, గుడిపూడి నాగరాజు, లక్ష్మణ్, చంద్రారెడ్డి, ఖాదర్, షేక్ ఖాజా మియా, దీక్షలు కూర్చున్నారు.

బుల్లెట్ ట్రైన్ దీక్షకు పలువురీ సంఘీభావం..

బుల్లెట్ ట్రైన్ సాధన రిలే నిరాహార దీక్షలో 25వ రోజు ఆటోనగర్ మెకానిక్ ల దీక్ష కు మాజీ మార్కెట్ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, బుల్లెట్ ట్రైన్ సాధన కన్వీనర్ ప్రొఫెసర్ ఆరుట్ల జానకి రెడ్డి, రామనాచారి దేవుడి కుమార్, బూర వెంకటేశ్వర్లు, పేర్ల నాగయ్య, వెలుగు వనిత, నేరెళ్ల మధు, సట్టు నాగయ్య తదితరులు ఉన్నారు.

# శోభాయమానంగా కొలువుదీరిన కనకదుర్గ

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్: 07 ( అన్వేషనేత్రం): సూర్యాపేట పట్టణ పరిధిలోని శాంతినగర్లో శ్రీ దుర్గా మల్లేశ్వర దేవాలయం లో కనకదుర్గ, మైసమ్మ, పరమశివుడు విగ్రహాల ప్రతిష్టాపన, ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవాలు అత్యంత వైభవంగా ముగిశాయి. శ్రీ లక్ష్మీనరసింహ ట్రస్ట్ ఆధ్వర్యంలో దేవాలయ కమిటీ చైర్మన్ ఉప్పల గురునాథం అధ్యక్షతన చివరి రోజు ముగింపు రోజు ఉత్సవాలలో భాగంగా హోమములు, పూర్ణాహుతి, మంత్రస్థాపన, తధ్యారాధన



వేడుకలు ఘనంగా నిర్వహించారు. మూడవరోజు ప్రతిష్టాపన మహోత్సవంలో రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ పి అలేఖ్య మంజుల ముఖ్యఅతిథిగా హాజరై ఏర్పాట్లపై ఆలయ కమిటీని అభినందించారు. సూర్యాపేటలో ఆధ్యాత్మిక క్షేత్రంగా రూపొందించడంలో హైందవ పాత్ర ప్రధానమైనదని వివరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిధులుగా ఈగ దయాకర్ గుప్తా, పెద్దిరెడ్డి గణేష్, తోట శ్యాం ప్రసాద్, బెలి దే శ్రీనివాసులు, ఆలయ కమిటీ సభ్యులు గజ్జల రవీందర్, తల్లాడ వెంకటేశ్వర్లు, గుండా రమేష్, మంచాల అంబరీష, రంగయ్య, నూనె యుగంధర్, కర్నాటి మధు, వీర్లపాటి వెంకటేశ్వర్లు ఏర్పాట్లు పర్యవేక్షించగా, వేలాది మంది భక్తులు ఈ కార్యక్రమాలకు హాజరై కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని తరించారు.

### హరీష్ రావు, టాటా మధు దిష్టిబొమ్మల దహనం

ఈరోజు తెలంగాణ సమావేశాల సందర్భంగా దీ=ూ ప్రజాప్రతినిధులు నల్ల చొక్కాలు వేసుకొని అసెంబ్లీకి వస్తున్న సందర్భంగా, పోలీసులు నల్ల చొక్కాలు వేసుకొని వస్తే అసెంబ్లీకి రావడానికి అనుమతి లేదని అడ్డుకోవడంతో, అక్కడ ఉన్న పోలీసు సిబ్బందిపై భౌతికంగా దాడులు చేస్తూ, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారిపై అప్రజాస్వామికంగా బూతు పదాలు వాడుతూ తిట్టడం జరిగింది ఈ సందర్భంగా ౹ాజజ మరియు౹ాజజ ాజ డిపార్ట్మెంట్ చైర్మన్ మహేష్ కుమార్ గారు, కవ్వంపల్లి సత్యనారాయణ గారి ఆదేశాల మేరకు దీ=ూ పార్టీ నాయకుల దిష్టిబొమ్మలను మల్కాజిగిరి జిల్లా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్టలోని భూదేవి హిల్స్ పరిధిలో దహనం చేయడం జరిగింది ఈ సందర్భంగా పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ డా. గడ్డం శ్రీనివాస్ గారు, రాష్ట్ర వైస్ చైర్మన్ మరియు జిల్లా చైర్మన్ కవ్వాలి చంద్రయ్య గారి ఆధ్వర్యంలో దిష్టిబొమ్మల దహనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది

ఈ కార్యక్రమంలో ముందుగా డివిజన్ ప్రెసిడెంట్లు:

ఌదీ= దీ-దీశ్రీశీఒని జశీఅర్ఱబవఅఎ౹ాతీవంఱసవత్ సోల్మన్ రాజు గారు, 280వ డివిజన్ అరుణ్ కుమార్ గారు, 295వ డివిజన్ మైనారిటీ ప్రెసిడెంట్ షేక్ షరీఫ్ గారు, 289దీ డివిజన్ ప్రెసిడెంట్ గడ్డం ప్రసాద్ గారు పాల్గొన్నారు అనంతరం మాజీ ఱజజ వైస్ ప్రెసిడెంట్ శ్రావణ్ కుమార్ గారు, కౌసల్య, మాధవి రెడ్డి, లలిత, యువరాజ్, సోమేష్, రాహేష్, ధనుష్, భూని, సన్నీ, మనీష్ తదితరులు పాల్గొన్నారు



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**ప్రజావాణి పోర్టల్‌లో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ నమోదు**

**ప్రజావాణి కి జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి**

**ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు 66**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**





సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ :07 ( అన్వేషనేత్రం): ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రతి సోమవారం జరుగు ప్రజావాణి కి జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మరియు మండల స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్లైన్ పోర్టల్లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. ప్రజావాణి పోర్టల్లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్లో నమోదు చేయాలని సూచించారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు. ప్రతి అధికారి తమ లాగిన్ లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని లేనియెడల వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, . ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

మండల స్థాయిలో ప్రారంభమైన ప్రజావాణి కి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. మండల స్థాయి సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని ఆయన పేర్కొన్నారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 35 దరఖాస్తులు, హౌజింగ్ 12, డి పి ఓ 3 , డిఎంహెచ్వో 3, మిగిలిన 13 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 66 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, జిల్లా పరిషత్ సీఈఓ శిరీష, డిఆర్డిఓ పిడి సన్యాసయ్య, డిఎంహెచ్వో వెంకటరమణ, డిఏఓ శ్రీధర్ రెడ్డి, డిఎస్ఓ మోహన్ బాబు, డిడబ్ల్యూఓ నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి , జిల్లా అధికారులు తదితరులు హాజరైనారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పేదవారి కుటుంబాల కళ్ళలో ఆనందం

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్: 7 ( అన్వేషనేత్రం):**





కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో ప్రతి ఒక్క పేదవారి కుటుంబాల్లో ఆనందానికి హద్దులు లేవని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.

సూర్యాపేట మండలంలోని బాలెంల గ్రామంలో పేరెల్లి సైదమ్మ సైదులు ఇందిరమ్మ ఇల్లును వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ప్రారంభించారు.

అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా సూర్యాపేట నియోజకవర్గంలో మొదటి విడుతలో ప్రియతమ నేత దివంగత రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి 3500 ఇండ్లు మంజూరు చేయించగా 70శాతం పూర్తి అయ్యాయని, రెండో విడతలో మరో 2000 ఇండ్లను కేటాయించడం జరుగుతుందన్నారు.

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు.

అధికారం చేపట్టిన 24 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సులు అమలు చేయడంతో పాటు సన్న వడ్లు పండించిన రైతులకు కింటాకు 500 రూపాయలు బోనస్ అందజేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. మహిళలను కోటీశ్వరులను చేసే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల భాగంగా మహిళలకు బస్సులను కొనుగోలు చేయించి వారిని యజమానులుగా చేయడం జరిగిందని గుర్తు చేశారు.

అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలంతా ఆదరించి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బాలెంల మాజీ సర్పంచ్ రామసాని రమేష్, రామసాని శ్రీనివాస్, రూపాని రమేష్, మామిడి ఉపేందర్, మామిడి సురేష్, మామిడి రేనయ్య, మామిడి సాయి, ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు ఓవుట సైదమ్మ, మామిడి నగేష్, శ్రీకాంత్, విజయ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ అబ్దుల్ కరీం, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి మల్లేష్ రాపర్తి నాగరాజు షేక్ రహీం అనంతుల నవీన్ రావుల రమేష్ మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

# సదాచార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా మాత కు పుస్తె, మట్టెలు నూతన వస్త్రములు సమర్పణ

**సదాచార్ ట్రస్టు కన్వీనర్ ఈగ దయాకర్ గుప్తా**





సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్:07 ( అన్వేషనేత్రం): సూర్యాపేటలోని విజయనగర్ కాలనీలో నూతన దేవాలయం లో శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారల విగ్రహాలు స్థాపన జరిగిన సందర్భంగా సదాచార్ ట్రస్ట్ కన్వీనర్ ఈగా దయాకర్ గుప్త, విజయలక్ష్మి దంపతులు శ్రీ దుర్గా మాత అమ్మ వారికి పుస్తె మట్టెలు స్వామి వారికి, అమ్మ వారికి నూతన పట్టు వస్త్రములు సమర్పించారు. ఈ సందర్భంగా దేవాలయం కమిటీ మెంబర్ గుండా రమేష్ మాట్లాడుతూ మేము కోరగానే అమ్మ వారికి పుస్తె, మట్టెలు, నూతన వస్త్రములు అందచేసినందుకు దయాకర్ గుప్త, విజయలక్ష్మి దంపతులకు ధన్యవాదములు తెలిపారు. సదాచార్ ట్రస్ట్ కన్వీనర్ ఈగా దయాకర్ గుప్త మాట్లాడుతూ సదాచార్ ట్రస్ట్ ను జి.సాయి ఈశ్వర్ హైదరాబాద్ వాస్తవ్యులు అధ్యక్షులుగా ప్రారంభించి భావి తరాల వారికి మన సనాథన ధర్మం తెలియచేస్తూ, దాతల సహకారంతో హిందూ సంప్రదాయం లో వివాహం చేసుకునే నిరుపేద వధువులకు ఇప్పటి వరకు 99 మందికి పుస్తె, మట్టెలు, నూతన వస్త్రములు అందచేసినట్లు తెలిపారు. సూర్యాపేట లో ఈరోజు వరకు 100 పుస్తె, మట్టెలను అందించినట్లు తెలిపారు, ఇందులో ఒక్క సూర్యాపేట లోనే 74 పుస్తె, మట్టెలను అందించి నట్లు తెలిపారు. శ్రీ దుర్గా మాత దయవల్ల ఈగా దయాకర్ గుప్త, విజయలక్ష్మి దంపతులు అమ్మ వారికి సమర్పించిన పుస్తె, మట్టెలు తో 100 వ పుస్తె, మట్టెలు కావటం చాలా సంతోషంగా ఉందని దేవాలయం కమిటీ వారికి ధన్యవాదములు తెలిపారు.

ఈరోజు కార్యక్రమం లో శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయ కమిటీ మెంబర్ ఉప్పల గురునాధం, మంచాల రంగయ్య, గుండా రమేష్, దేవాలయ కమిటి మెంబర్లు పాల్గొన్నారు.

# పంజాబ్ సీఎంపై బీజేపీ సంచలన ఆరోపణలు

**5 కోట్లకు రేప్ కేసులు సెటిల్ చేస్తున్నారు**

**ఆడియో క్లిప్‌లను విడుదల చేసిన బీజేపీ**

**న్యూఢిల్లీ**

ంజాబ్ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేగింది. ముఖ్యమంత్రి భగవంత్ మాన్, ఆయన భార్య గురుప్రీత్ కౌర్‌పై బీజేపీ సంచలన ఆరోపణలు చేసింది. మధ్యవర్తుల ద్వారా అత్యాచారం కేసులను రూ.5 కోట్లకు సెటిల్ చేస్తున్నారని ఆరోపించింది. బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ గురువారం మీడియా సమావేశంలో ఈ ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా కొన్ని ఆడియో క్లిప్‌లను కూడా భండారీ విడుదల చేశారు. అందులో ఓ వ్యక్తి తన రాజకీయ పలుకుబడిని ప్రస్తావిస్తూ అత్యాచారం, ఇతర క్రిమినల్ కేసులను పరిష్కరించగలమన్నట్లు మాట్లాడుతున్నారని బీజేపీ తెలిపింది. అయితే ఈ ఆడియోలో భగవంత్ మాన్, గురుప్రీత్ కౌర్ పేర్లు ఎక్కడా ప్రస్తావనకు రాలేదు. ఆ క్లిప్‌ల ఆధారంగానే సీఎం పాత్రపై ప్రశ్నలు తలెత్తుతున్నాయని బీజేపీ పేర్కొంది. ఈ వ్యవహారం ఇన్‌స్టాగ్రామ్ ఇన్‌ఫ్లుయెన్సర్ గుర్విందర్ సింగ్ చాహల్ కేసుతో ముడిపడి ఉంది. ఓ మహిళను అపహరించి అత్యాచారం చేశారనే ఆరోపణలపై చాహల్‌ను పంజాబ్ పోలీసులు కొన్ని నెలల క్రితం అరెస్టు చేశారు. అయితే ఈ వారం ప్రారంభంలో ఆయన్ను పోలీసులు విడుదల చేశారు. దీనిపై కూడా రాజకీయ విమర్శలు వెల్లువెత్తాయి. “భగవంత్ మాన్, ఆయన భార్య మధ్యవర్తుల ద్వారా డబ్బులు వసూలు చేస్తూ కేసులను సెటిల్ చేస్తున్నారని” భండారీ ఆరోపించారు. రూ.5 కోట్లకు అత్యాచారం కేసులను పరిష్కరిస్తున్నారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి నివాసం నుంచే ఇలాంటి వ్యవహారాలు నడుస్తున్నాయా? అని బీజేపీ ప్రశ్నించింది. ఈ ఆరోపణలపై పంజాబ్ ప్రభుత్వం, భగవంత్ మాన్ నుంచి తక్షణ స్పందన వెలువడినట్లు సమాచారం లేదు. దీంతో ఈ వ్యవహారం రాష్ట్ర రాజకీయాల్లో మరింత చర్చకు దారితీసింది.

# ఈడీ చేతికి వివేకా హత్య కేసు

**దర్యాప్తును వేగవంతం చేసిన ఈడీ**

**కేసులో దస్తగిరి వాంగ్మూలం రికార్డు**

అమరావతి, మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తును ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తీవ్రతరం చేసింది. ఈ కేసులో ప్రధాన సూత్రధారులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారి మధ్య జరిగిన భారీ ఆర్థిక లావాదేవీలపై ప్రత్యేక దృష్టి సారించిన అధికారులు, కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరిని విచారిస్తున్నారు. వివేకా హత్య వెనుక ఆర్థిక మూలాలను, మనీ లాండరింగ్ కోణాన్ని వెలికితీసేందుకు ఈడీ ఈ దర్యాప్తును వేగవంతం చేసింది. హత్య వెనుక ఎర్ర గంగిరెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డిలతో పాటు మరికొందరి మధ్య రూ. 40 కోట్ల డీల్ జరిగినట్లు వస్తున్న ఆరోపణలపై ఈడీ అధికారులు దస్తగిరిని ప్రశ్నిస్తున్నారు. ఇందులో భాగంగా వివేకా హత్యకు ముందు, ఆ తర్వాత అనుమానాస్పదంగా జరిగిన బ్యాంకు లావాదేవీల చిట్టాను బయటకు తీస్తున్నారు.

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# ప్రజాస్వామ్యంతో మోడీ ఘర్షణ



ప్రధాన మంత్రి మోడీ తన అధికారం కోసం కేవలం ప్రతిపక్షాలతో కాక ప్రజాస్వామ్యంతోనే ఘర్షిస్తున్నారు. బిజెపి ఆ పార్టీ మాతృసంస్థ అయిన ఆర్ఎస్ఎస్, దాని నాయకత్వాన గల సంఘ్ పరివార్‌లు కూడా భారతదేశ ప్రజాస్వామ్యంతో ఘర్షణ పడుతున్నాయి. దానిని అంతం చేసి తమ సైద్ధాంతికతలకు అనుగుణంగా దేశాన్ని తీర్చిదిద్దాలని ప్రయత్నిస్తున్నాయి. అది సాధ్యమయే దేనా? విషయాలను సాకల్యంగా, సావధానంగా పరిశీలించినపుడు అట్లాతోచదు. ఈ మాట అనటం ఎందుకో చెప్పాలంటే కొన్ని విషయాలు మాట్లాడుకోవాలి. అవి ఈ దేశ సమాజ నిర్మాణం తీరుతెన్నులు, వైవిధ్యతలు, చరిత్ర నుంచి మొదలుకొని, వర్తమానంలో బిజెపి కి ఎదురవుతున్న సవాళ్ల వరకు అనేకం ఉన్నాయి. ఆ సవాళ్లలో కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి) ఆకస్మికంగా ఒక ముందుగా ఒక మాట అనుకోవాలంటే, భారతదేశ సమాజ నిర్మాణం, వైవిధ్యతలు, చరిత్రతో సంఘ్ పరివార్‌కు, బిజెపి మౌలికంగానే తీవ్రమైన వైరుధ్యాలున్నాయి. అవేమిటో ఒక్కటొక్కటిగా చూద్దాము. భారతదేశమన్నది సాధారణ అర్థంలో ఒక ఏకీకృత దేశం కావటం గాని, స్థిరరూపంలో నిలవటంగాని 1947 వరకు జరగలేదని తెలిసిందే. చారిత్రక కాలంలో కొని మహా సామ్రాజ్యాలు ఏర్పడి సువిశాలమైన భూభాగాలను తమ ఏలుబడిలోకి తెచ్చినా, ఆ ఐక్యతలు యుద్ధాలు, వాటిలో జయాపజయాలుపై ఆధారపడి మాత్రమే నిలిచాయని కూడా తెలిసిందే. ప్రపంచం ఆధునిక దశలలోకి ప్రవేశించి వలస పాలనల కాలంలో నిర్దిష్టమైన సరిహద్దులు, వేర్వేరు భూభాగాల ఐక్యతలు ఆధునిక రాజ్యాంగాలు అమలుకు వచ్చిన మీదట గాని మనం ఇపుడు చూసే భారతదేశమన్నది రూపు తీసుకోదన్నది సైతం తెలిసిందే. అడకత్తెరలో భారత్ అట్లాగని హిమాలయాలు నుంచి హిందూ మహాసముద్రం వరకు భారత జాతి అనదగ్గది లేదా? ఎంతమాత్రం కాదు. యూరప్‌లో రూపుదిద్దుకున్న తరహాలో ఈ మొత్తం భూఖండానికి వర్తించే విధంగా ఆధునికి మైన అర్థంలో చారిత్రక కాలం నుంచి లేని మాట నిజమే. కాని, ప్రాంతాలూ భాషలవారీగా వేర్వేరు జాతులు, స్థానిక సంస్కృతులు ఉండినా, అత్యధిక భూఖండానికి సంబంధించి స్థూలంగా ఒక సంస్కృతి కూడా అందుకు సమాంతరంగా ఉండేది. ఒక పరిభాషలో ఆ స్థితిని జాతి, ఉపజాతులు అన్నారు. కొందరు అసలు భారత జాతి అన్నది లేదని, అటువంటి నిర్మాణం జరగలేదని, లేదా ఇంకా జరిగే క్రమంలో ఉన్నదని, ప్రస్తుతం ఉన్నవన్నీ వేర్వేరు జాతులు మాత్రమేనని అన్నారు. ఈ చర్చోపచర్చలు ఎట్లున్నా ఒక తిరుగులేని వాస్తవాన్ని మాత్రం గుర్తించాలి. అదేమంటే, ఈ సువిశాల దేశంలో అనేకానేక వైవిధ్యతలు చరిత్ర పూర్వయుగంలో ఉన్నాయి, చారిత్రక కాలంలో ఉన్నాయి. ఈ ఆధునిక కాలంలోనూ ఉన్నాయి. వేల ఏళ్లుగా స్థిరపడి కొనసాగుతున్న ఈ వైవిధ్యతలు ఎవరుగాని, ఎంత ప్రయత్నించినా గాని, చెరపజాలరు. లేదా పునాదులు ఈ స్థితిలో ఉన్నాయి. గుర్తించదగినది ఏమంటే ఈ మౌలిక వాస్తవాన్ని రాజ్యాలనేలిన రాజులు క్రీస్తు పూర్వం ఆ తర్వాత కాలంలోనూ గౌరవించి అనుసరించారు. ఆయా రాజులు స్థానికులు అయినా, బయటి నుంచి వచ్చినవారైనా, యూరోపియన్ వలస పాలకులు అయినా సరే. ఈ మాటను చరిత్రలను చదివిన వారెవరైనా చెప్పగలరు. గతంలోకి వెళితే ఇందుకు తార్కాణాలు మహాభారతం వంటి కావ్యాలలోనూ కనిపిస్తాయి. మన సుదీర్ఘ చరిత్రల పొడవునా రాజులు, మహారాజుల నుంచి బ్రిటిష్ వలస పాలకుల వరకు స్థానిక పాలకులతో, తెగలతో వారి స్వయం ప్రతిపత్తిని స్థానిక సంస్కృతలను, భాషలను మన్నించి, సామరస్యతను చూపినవారే. అందుకు భిన్నంగా వాటిని నిర్లక్షం చేసిన, లేదా అణచివేయ ప్రయత్నించిన కేంద్ర పాలకులు తామే బలహీనపడ్డారు, పతనమయారు. భారత దేశ సుదీర్ఘ చరిత్రను, పలు విధాలైన వైవిధ్యతలను కూలంకషంగా అధ్యయనం చేసిన వారు గనుకనే భారత స్వాతంత్ర్యోద్యమ నాయకులు అందరూ అసలు మొదట ఆ ఉద్యమాన్నే సమ్మిళితమైన ప్రజాస్వామిక మార్గంలో నడిపారు. వలస పాలన వ్యతిరేకోద్యమం ఏ విధంగా మొదలైంది, మొదలుపెట్టిన వారెవరు, ఈ సువిశాల వైవిధ్య దేశంలో ఎవరెపుడు, ఏ విధంగా పాల్గొంటూ వచ్చారు. అది ఏ విధంగా విస్తరించింది, ఉద్యమ నాయకులు ఎవరిని ఏ విధంగా ఉద్యమంలోకి సమ్మిళితం చేస్తూపోయారు, అట్లా చేయవలసిన అవసరం ఏమి వచ్చింది, అందువల్ల కలిగిన సానుకూల ఫలితాలు ఏమిటి, ఈ విధమైన దార్శనికతతో కూడిన కృషివల్లనే చివరకు దేశ స్వాతంత్ర్య సాధ్యమైంది అనేవన్నీ జాగ్రత్తగా అర్థం చేసుకోవలసిన విషయాలు. దేశ సుదీర్ఘ చరిత్రలు, మొత్తం ప్రపంచంలోనే మరెక్కడా కనిపించని వైవిధ్యతల నేపథ్యంలో, అటువంటి సమ్మిళిత ప్రజాస్వామిక రాజ్యాంగ రచనలో, ఆమోదంలో పలు భిన్నమైన ఆలోచనా ధోరణులు గల రాజ్యాంగ సభ సభ్యులు పాల్గొనటం గమనించదగ్గది. ఆ సభ్యులలో మితవాదులు, మధ్యేమార్గవాదులు, అతివాదులు అందరూ ఉన్నారు. వారు చర్చలను హోరాహోరీగా సాగించినా, అంతిమంగా సమ్మిళిత ప్రజాస్వామ్యానికి ఓటు చేసారు. రాజ్యాంగానికి ఫెడరలిస్టు లక్షణాలు, అన్ని భాషా సంస్కృతులకు జాతులకు, ప్రాంతాలకు, మతాలకు సమాన గుర్తింపులు, అభివృద్ధి అవకాశాల వంటివి అందులో భాగమయాయి. విధానాలు, చట్టాలు, వాటి అమలు ఇందుకు అనుగుణంగా సాగినపుడు ప్రజల నుంచి, వివిధ వైవిధ్య వర్గాల నుంచి అంత సజావుగా ఉండి, కానపుడు ఘర్షణ స్థితులు తలెత్తుతూ వస్తున్నాయి. ఈ మొత్తం కథాక్రమంలో ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్, బిజెపిల దృష్టి, పాత్ర ఏమిటన్నది అంతిమంగా వేసుకోవలసిన ప్రశ్న. ఈ దేశంలోగల పలు విధాలైన వైవిధ్యతలతో, ముఖ్యంగా స్వాతంత్ర్యోద్యమ కాలంతోపాటు తదనంతర రాజ్యాంగ దశలో గల సమ్మిళితత్వంతో, ప్రజాస్వామికతతో వారికి గలది ఏకీభావమా లేక సంఘర్షణా? 1925 లో ఆర్ఎస్ఎస్ స్థాపన జరిగినప్పటి నుంచి మొదలుకొని, ఈ 2026 వ సంవత్సరంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పరిపాలన సాగుతున్న తీరువరకు పరిశీలించినపుడు కలిగే అభిప్రాయం ఏమిటి?

# అధిక సుంకాలతో భారత వృద్ధి తగ్గొచ్చు

## చైనా జిడిపి పెరగొచ్చు

## ప్రపంచ బ్యాంక్ అంచనా

**వాషింగ్టన్ :**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన అధిక సుంకాలు భారత వృద్ధిని దెబ్బతీయొచ్చని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. అధిక టారిఫ్‌లతో భారత ఎగుమతులు తగ్గొచ్చని.. దీంతో వచ్చే ఏడాది దక్షిణాసియా వృద్ధి రేటు మందగించవచ్చని తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26లో భారత జిడిపి 6.5 శాతంగా ఉండొచ్చని.. వచ్చే ఏడాది 2026-27లో 6.3 శాతానికి తగ్గొచ్చని విశ్లేషించింది. భారత్ నుంచి చేసుకునే దిగుమతులపై ట్రంప్ 50 శాతం సుంకాలు విధించడంతో 50 బిలియన్ డాలర్ల విలువ చేసే ఉత్పత్తులపై ప్రభావం పడనుందని గుర్తు చేసింది. 2025-26లో దక్షిణాసియా వృద్ధి 6.6 శాతంగా ఉండొచ్చని.. తదుపరి 2026-27లో 5.8 శాతానికి తగ్గొచ్చని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. బలహీన ఎగుమతులతో భారత్, మాల్దీవులు, నేపాల్ విదేశీ మారకం ఒత్తిడికి గురి కావొచ్చని తెలిపింది. ఇదే సమయంలో చైనా జిడిపి మాత్రం పెరగొచ్చని ప్రపంచ బ్యాంక్ పేర్కొంది. ప్రస్తుత 2025-26లో చైనా జిడిపి 4 శాతంగా ఉండొచ్చని ఏప్రిల్‌లో వేసిన అంచనాలను ఏకంగా 4.8 శాతానికి పెంచింది. అమెరికా టారిఫ్‌ల పెంపు ఉన్నప్పటికీ చైనాలో దేశీయ డిమాండ్ పెరగడమే ప్రధాన కారణమని పేర్కొంది. సుంకాల ప్రభావాన్ని తగ్గించేందుకు భారత ప్రభుత్వం వినియోగ వస్తువులు, ఆటోమొబైల్స్‌పై పన్ను తగ్గింపులను ప్రకటించినప్పటికీ, అలాగే మౌలిక సదుపాయాల వ్యయాన్ని పెంచుతోన్నట్లు ప్రకటించినప్పటికీ



ప్రపంచ బ్యాంక్ భారత జిడిపి అంచనాలకు కోత పెట్టడం విశేషం. కరోనా తర్వాత రికవరీ ఊపు తగ్గడం, కొత్త వాణిజ్య అడ్డంకులతో దక్షిణాసియా వృద్ధి మందగిస్తుందని ప్రపంచ బ్యాంక్ పేర్కొంది.

# వేసవిలో భారత ఎగుమతులకు దెబ్బే

## అమెరికాతో డీల్ కుదరకపోతే కష్టమే


## 50 శాతం సుంకాలు చాలా భారమే

## నీతి అయోగ్ సిఇఒ సుబ్రమణ్యం వెల్లడి

**న్యూఢిల్లీ :**

భారత్, అమెరికా మధ్య త్వరలో వాణిజ్య ఒప్పందం కుదరకపోతే వచ్చే వేసవి కాలంలో దేశీయ ఎగుమతులు భారీగా ప్రభావితం కావొచ్చని నీతి ఆయోగ్ సిఇఒ సుబ్రమణ్యం అన్నారు. వచ్చే నవంబర్ నాటికి ఒప్పందం కుదిరితే అంతరాయాలు తప్పవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. "రెండు దేశాలూ వాణిజ్య ఒప్పందం కోసం కట్టుబడి ఉన్నాయి. గత నెలలో చర్చలు జరిగాయి. రెండు వైపులా ఆశలు ఇంకా సజీవంగానే ఉన్నాయి." అని సుబ్రమణ్యం అన్నారు. సోమవారం న్యూఢిల్లీలో ఆయన 'ట్రేడ్ వాచ్ క్వార్టర్లీ' రిపోర్ట్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ.. క్రిస్మస్ వరకు ఎగుమతులపై ప్రభావం ఉండకపోవచ్చని అశాభావం వ్యక్తం చేశారు. కానీ వాణిజ్య ఒప్పందం జరగకపోతే వేసవి కాలంలో సమస్యలు తలెత్తవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు.

మనం క్లిష్ట సమస్యలో ఉన్నామన్నారు. 50 శాతం సుంకాలు చాలా భారమన్నారు. నవంబర్ నాటికి ఒప్పందం జరిగితే అంతరాయాలు ఉండకపోవచ్చన్నారు. భారత్, అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద చర్చలు జరుగుతున్నాయన్నారు. ప్రస్తుతం అమెరికా విధించిన 50 శాతం సుంకాలను తొలగించడంపై దృష్టి సారించాయన్నారు. భారత్ తన వాణిజ్య లోటును నిర్వహించుకునే స్థాయిలో ఉన్నప్పటికీ.. అసమతుల్యంగా ఉందని అన్నారు. భారత్ తన సుంకాలు, సుంకేతర అడ్డంకులను తగ్గించాలని పేర్కొన్నారు. విదేశాల కోసం మార్కెట్‌లను తెరవడం ద్వారా తయారీ రంగంలో పోటీతత్వాన్ని పెంచాలన్నారు. భారత్ ఏ రంగాన్ని రక్షించకూడదని తన భావన అని అన్నారు. చైనాతో సహా ఆసియా దేశాలకు విక్రయించడానికి భారత్ పోటీతత్వంతో ఉండాలన్నారు. చైనా నుంచి పెట్టుబడులపై నిషేధాన్ని ఎత్తివేయడం గురించి అడిగిన ప్రశ్నకు సుబ్రమణ్యం సమాధానం ఇస్తూ.. చైనా భారత్‌కు దిగుమతుల విషయంలో ప్రధాన సరఫరాదారుగా ఉందని ఆయన చెప్పారు. 15 ట్రిలియన్ డాలర్ల చైనా ఆర్థిక వ్యవస్థను విస్మరించలేమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వాలు కొత్త తయారీ విధానం క్లస్టర్‌లు, ప్రపంచ స్థాయి ఇకోసిస్టమ్‌పై దృష్టి పెట్టాలన్నారు. తయారీని వైవిధ్యపర్చాల్సిన అవసరం ఉందన్నారు.




RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

# రైలు టికెట్ ప్రయాణ తేదీని మార్చుకోవచ్చు

**ఇంటర్నెట్:**

రైలు టికెట్ తేదీ మార్పుపై భారత రైల్వే నిర్ణయం తీసుకుంది. ప్రయాణికుడు తన ప్రయాణ తేదీని మార్చడానికి అవకాశం లేదు. అలా చేయాలంటే టికెట్ ను రద్దు చేసుకొని, కొత్త టికెట్ తీసుకోవాల్సిందే. ప్రస్తుత నిబంధన ప్రకారం, రైలు బయలుదేరడానికి 48 నుంచి 12 గంటల ముందు బుకింగ్ టికెట్‌ను రద్దు చేసుకుంటే ఛార్జీల నుంచి 25 తగ్గించి, మిగిలిన డబ్బు రీఫండ్ చేస్తారు. 12 గంటల నుంచి 4 గంటల ముందు ఛార్జ్ మరింత పెరుగుతుంది. రిజర్వేషన్ చార్ట్ వచ్చిన తర్వాత ఎలాంటి డబ్బు తిరిగి చెల్లించబడదు. ఇది ప్రయాణికులకు ఇబ్బందులకు గురిచేస్తుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని భారత రైల్వే రైల్ టికెట్ తేదీ మార్పు చేసుకునే అవకాశం కల్పించనుంది. కొత్త విధానం జనవరి నుంచి అమలులోకి రాబోతున్నది. జనవరి నుంచి, ప్రయాణికులు తమకు కన్ఫామ్ అయిన రైలు టికెట్ ప్రయాణ తేదీని ఎలాంటి రుసుము లేకుండా ఆన్‌లైన్‌లో మార్చుకోవచ్చని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. అయితే, మార్చుకోవాల్సిన తేదీలో సీట్లు ఖాళీగా ఉంటేనే మార్పు సాధ్యపడుతుంది. కొత్త టికెట్ ధర ఎక్కువైతే, ఆ వ్యత్యాసాన్ని ప్రయాణికుడు భరించాల్సిందే.

# బంగారం ..రూ.1.30 లక్షలు

## ఒకే రోజు రూ.9,700 పెరుగుదల

న్యూఢిల్లీ : బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. ఒక్క పూటలోనే రూ.9,700 పెరిగి.. మధ్యతరగతి ప్రజలు కూడా కొనలేని స్థాయికి ఎగిసింది. సోమవారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల బంగారంపై రూ.9,700 ప్రియమై సరికొత్త రికార్డ్ స్థాయి రూ.1,30,300కు చేరింది. అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి మారకం విలువ పడిపోవడానికి తోడు భౌగోళిక ఆందోళనలు, అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ నేపథ్యంలో బంగారం సురక్షిత పెట్టుబడిగా పరిగణించడంతో ఈ లోహం ధర పెరుగుతోందని బులియన్ నిపుణులు పేర్కొంటున్నారు. ఆలిండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం.. శుక్రవారం 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారం ధర రూ.1,20,600 వద్ద ముగిసింది. సోమవారం స్థానిక బులియన్ మార్కెట్లో 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర రూ.2,700 పెరిగి రూ.1,22,700 (అన్ని పన్నులతో సహా) రికార్డు స్థాయిని తాకింది. గత మార్కెట్ సెషన్‌లో ఇది రూ. 1,20,000 వద్ద ముగిసింది. అమెరికన్ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ పతనం కావడం బంగారం ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని మార్కెట్ వర్గాలు తెలిపాయి.

# ద్వారకానగర్‌లో వైభవంగా అమ్మవార్ల ప్రతిష్ఠా మహోత్సవం



"ఫామ్ హౌస్ కే పరిమితమై 1000 రోజుల కాలంలో అసెంబ్లీకి పోకుండా ప్రజా సమస్యలపై స్పందించాల్సిన ప్రతిపక్ష నాయకుడి గా 22.24 కోట్ల ప్రజాధనాన్ని తిన్న కేసీఆర్ రాజీనామా చేయాలి లేదా ఆయన శాసన సభ్యత్వం రద్దు చేయాలని స్పీకర్ పై అనుచితంగా పరుషదాళంతో మాట్లాడిన ఎమ్మెల్సీ తాత మధు సభ్యత్వం రద్దు చేయాలని యాదాద్రి- భువనగిరి జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం ముందు నిరసనలో నాగారం శంకర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర కార్యదర్శి"

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలి- మైనార్టీ టౌన్ అధ్యక్షులు ఎస్ కే జానీ




**నార్కట్పల్లి సెప్టెంబర్ 07(అన్వేషనేత్రం):-**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, ఇతర ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నార్కట్‌పల్లి మండల ప్రజావాణి కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల ముఖ్య నాయకులు పాల్గొని ఎమ్మార్వో, ఎంపీడీవోకి వినతిపత్రం అందజేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేస్తోందని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి, ఎన్నికల సమయంలో ప్రకటించిన ప్రతి హామీని వెంటనే అమలు చేసి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని జానీ డిమాండ్ చేశారు.

## రాష్ట్ర ఉత్తమ అధ్యాపకులుగా నాగార్జున కళాశాల ఇద్దరు

### విద్యారంగ సేవలకు గుర్తింపు.. ఘనంగా సన్మానం

నల్లగొండ,సెప్టెంబర్ 7 ( అన్వేషనేత్రం ప్రతినిధి ): నాగార్జున ప్రభుత్వ కళాశాలకు అరుదైన గౌరవం దక్కింది. కళాశాలకు చెందిన ఆర్థికశాస్త్ర అధ్యాపకుడు డా. డి. మునిస్వామి, సూక్ష్మజీవశాస్త్ర అధ్యాపకుడు బత్తిని నాగరాజు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 'ఉత్తమ అధ్యాపకులు'





పురస్కారాలకు ఎంపికయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో వారికి ఈ పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది తరపున అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించారు. విద్యార్థుల సంక్షేమం, బోధనలో నూతన పద్ధతుల అమలు, పరిశోధనలతోపాటు ఉత్తమ ఫలితాల సాధనలో వారు చూపిన ప్రతిభను గుర్తించి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారానికి ఎంపిక చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ తెలిపారు. అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ తమకు లభించిన ఈ గుర్తింపు కళాశాల ప్రోత్సాహం, తోటి అధ్యాపకులు, విద్యార్థుల సహకారంతోనే సాధ్యమైందన్నారు. ఈ పురస్కారం తమ బాధ్యతను మరింత పెంచిందని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం భవిష్యత్తులోనూ మరింత అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు. కళాశాల ఉప ప్రిన్సిపాల్ డా. పరంగి రవికుమార్, డా. అంతటి శ్రీనివాసులు, సిబ్బంది క్లబ్ కార్యదర్శి సుధాకర్, అధ్యాపక బృందం, విద్యార్థులు అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు.

## నేడు బోనాలు.. భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు

నల్లగొండ, సెప్టెంబరు 7 ( అన్వేషనేత్రం ప్రతినిధి): నల్లగొండ పట్టణంలోని దుప్పలపల్లి రోడ్డు ద్వారకానగర్‌లో నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ, ముత్యాలమ్మ ఆలయాల ప్రతిష్ఠా





మహోత్సవాలు వైభవంగా కొనసాగు తున్నాయి ఈ నెల 5న ప్రారంభమైన ఉత్సవాలు 8వ తేదీ వరకు నిర్వహించనున్నారు. మహోత్సవాల్లో భాగంగా సోమవారం గణపతి పూజ, స్థాపిత దేవతామూర్తుల పూజలు,నవదుర్గా హోమం, వాస్తు పర్యగ్నీకరణ, గర్తన్యాసం,నవరత్న న్యాసం తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం తులా లగ్న సుముహూర్తంలో వేదబ్రాహ్మణుల మంత్రోచ్చారణల మధ్య రేణుక ఎల్లమ్మ, ముత్యాలమ్మ, గణపతి, సుబ్రహ్మణ్యస్వామి విగ్రహాల ప్రతిష్ఠను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రోడ్లు, భవనాల శాఖ మంత్రి ప్రధాన అనుచరుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ జడ్పీటీసీ గుమ్మల మోహన్‌రెడ్డి, మంత్రి ప్రధాన సహాయకుడు మధుసూదన్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గుమ్మల మోహన్‌రెడ్డి మాట్లాడుతూ మంత్రి సహకారంతో 8వ డివిజన్‌లో కార్పొరేటర్ వజ్జ సంతోషిని--రమేష్ యాదవ్ ద్వారా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వీధిలైట్లు, తాగునీటి సమస్యలను సకాలంలో పరిష్కరించి, అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని తెలిపారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో అమ్మవార్లను దర్శించుకుని ఆశీస్సులు పొందాలని, అమ్మవార్ల కృపతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రజలపై అమ్మవార్ల దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని, కాలనీ మరింత అభివృద్ధి చెందాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. 8వ డివిజన్ కార్పొరేటర్ వజ్జ సంతోషిని--రమేష్ యాదవ్ అధ్యక్షతన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవార్ల కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. తదుపరి శిఖర కలశ స్థాపన, అమ్మవార్ల దివ్యదర్శనం, పూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహించి భక్తులకు అన్నదానం చేపట్టారు. ఆలయ ప్రతిష్ఠా కార్యక్రమాలను వాస్తు, జ్యోతిష్య శాస్త్ర విశారదుడు, దేవాలయ నిర్మాణ ప్రణాళికాదారు, అర్ధశతాధిక దేవతా విగ్రహ ప్రతిష్ఠాచార్యుడు ఆచార్య ఉమామహేశ్వర శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. కాలనీ పెద్దలు, ప్రజలు, దేవస్థాన కార్యనిర్వాహకుల సహకారంతో ప్రతిష్ఠా మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రధాన అర్చకులను ఘనంగా సన్మానించారు. నేడు బోనాల కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వేముల సైదమ్మ-లక్ష్మయ్య, వేముల నాగరాజు,వేముల శ్రీను స్వామి, నాయకులు, కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ వాయువులో నల్గొండకు జాతీయ గుర్తింపు

## స్వచ్ఛ వాయు సర్వేక్షణలో డివిజన్-16కు జాతీయ స్థాయిలో రెండో స్థానం

### రూ.20 లక్షల నగదు బహుమతితో అవార్డు





నల్లగొండ /న్యూఢిల్లీ, సెప్టెంబరు 7( అన్వేషనేత్రం ప్రతినిధి ):స్వచ్ఛ వాయు పరిరక్షణలో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ జాతీయ స్థాయిలో సత్తా చాటింది. కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ స్వచ్ఛ వాయు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వార్డు స్థాయి స్వచ్ఛ వాయు సర్వేక్షణ-2026లో నల్గొండకు రెండో స్థానం దక్కింది. దేశవ్యాప్తంగా 130 పట్టణ స్థానిక సంస్థలు పాల్గొన్న ఈ పోటీలో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డివిజన్-16 కేటగిరీ-3లో జాతీయ స్థాయిలో ద్వితీయ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా రూ.20 లక్షల నగదు బహుమతితో కూడిన అవార్డును మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బి.వంశీకృష్ణ, డివిజన్-16 కార్పొరేటర్ పెరిక స్వాతి స్వీకరించారు. ఢిల్లీలో అవార్డు ప్రదానం: స్వచ్ఛ వాయు దివస్-2026 సందర్భంగా సోమవారం న్యూఢిల్లీలోని ఇందిరా పర్యావరణ భవన్‌లో గంగా ఆడిటోరియంలో అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. జాతీయ హరిత ట్రైబ్యునల్ చైర్‌పర్సన్ జస్టిస్ ప్రకాశ్ శ్రీవాస్తవ, వాయు నాణ్యత నిర్వహణ కమిషన్ చైర్‌పర్సన్ రాజేష్ వర్మ, కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి తన్మయ్ కుమార్, అటవీ శాఖ డైరెక్టర్ జనరల్, ప్రత్యేక కార్యదర్శి సుశీల్ కుమార్ అవస్థి, అదనపు కార్యదర్శి ఆశుతోష్ అగ్నిహోత్రి, అదనపు కార్యదర్శి, కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్‌పర్సన్ డాక్టర్ అమందీప్ గార్గ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. పచ్చదనం.. పరిశుభ్రతకు ప్రాధాన్యం: స్వచ్ఛ వాయు సర్వేక్షణలో గాలి నాణ్యత మెరుగుదల, రహదారులపై దుమ్ము నియంత్రణ, ఘన వ్యర్థాల నిర్వహణ, పచ్చదనం పెంపు, ప్రజల్లో అవగాహన కల్పించడం వంటి అంశాలను ప్రధానంగా పరిగణనలోకి తీసుకున్నారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జంక్షన్ల అభివృద్ధి, విద్యుత్ వాహనాల ఛార్జింగ్ కేంద్రాల ఏర్పాటు, విస్తృతంగా మొక్కల పెంపకం, రహదారి మార్గాల్లో పచ్చదనం పెంపు, చెత్త పేరుకుపోయే ప్రాంతాల రూపాంతరం, వ్యర్థాల వేర్పాటు, పునర్వినియోగానికి సంబంధించిన కేంద్రం ఏర్పాటు వంటి చర్యలు చేపట్టింది. వీటితోపాటు పరిశుభ్రత, వ్యర్థాల సమర్థ నిర్వహణ, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచే కార్యక్రమాలను నిర్వహించింది. నగరాన్ని రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలుపుతాం: అవార్డు సాధించడం పట్ల మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో లభించిన ఈ గుర్తింపు నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్‌కు గర్వకారణమని అన్నారు. నల్గొండ ఎమ్మెల్యే, రోడ్లు-భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో నగర అభివృద్ధికి మరింత వేగం తీసుకొస్తామని తెలిపారు. అన్ని డివిజన్లలో మెరుగైన మౌలిక వసతులు, ఆధునిక పౌర సౌకర్యాలు కల్పిస్తూ నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్‌ను తెలంగాణలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. పరిశుభ్రమైన నగరమే లక్ష్యం: కమిషనర్ బి.వంశీకృష్ణ మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారం, మేయర్ చైతన్య శ్రీనివాస్‌రెడ్డి మార్గదర్శకత్వంలో నగరానికి మెరుగైన మౌలిక వసతులు, ఆధునిక పౌర సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు కొనసాగిస్తామని తెలిపారు. పరిశుభ్రమైన పరిసరాలు, పచ్చదనం, సమర్థవంతమైన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని, స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన నల్గొండ నిర్మాణానికి సమన్వయంతో పనిచేస్తామని అన్నారు. మరో మైలురాయి: స్వచ్ఛ వాయు సర్వేక్షణలో కేటగిరీ-3లో జాతీయ స్థాయిలో రెండో స్థానం సాధించడంతోపాటు రూ.20 లక్షల నగదు బహుమతి లభించడం నల్గొండ నగర అభివృద్ధి ప్రస్థానంలో మరో కీలక మైలురాయిగా నిలిచిందని అధికారులు పేర్కొన్నారు.

## విద్యుత్ ఎస్ ఇ గా బాధ్యతలు చేపట్టిన పి, యాదగిరి



**తెలంగాణ విద్యుత్ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్: 07 ( అన్వేషనేత్రం): సూర్యాపేట విద్యుత్ ఎస్ ఇ గా పి, యాదగిరి నూతనంగా సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యుత్ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని విద్యుత్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం ఘనంగా సన్మానించి బొకేతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యుత్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముత్యం వెంకన్న గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రహ్మానందరావు, కంపెనీ సెక్రటరీ బొబ్బిలి మురళి, జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు గుండు పరుశరాములు, జిల్లా కార్యదర్శి బెల్లంకొండ భరత్, డివిజన్ అధ్యక్షులు ఉపేందర్, కార్యదర్శి కృష్ణారావు, నాయకులు స్వాతి, హరీష్, తదితరులు పాల్గొన్నారు.



## వినియోగదారుల మన్ననలు పొందాలి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్:07( అన్వేషనేత్రం):**

జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ సమీపంలో నూతనంగా ఏర్పాటుచేసిన హోటల్ బొమ్మరిల్లు గ్రాండ్ ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి హాజరైన



పలువురు ప్రముఖులు మాట్లాడుతూ వినియోగదారుల మన్ననలు పొందినప్పుడే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందని అన్నారు.వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించి వ్యాపారంలో మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం హోటల్ బొమ్మరిల్లు గ్రాండ్ నిర్వాహకులు మాట్లాడుతూ వెజ్ అండ్ నాన్ వెజ్ ఫుడ్ తో పాటు టిఫిన్స్ లభిస్తాయని తెలిపారు.తాము అందించే క్వాలిటీ, క్వాంటిటీ టేస్టీ ఫుడ్స్ ను సూర్యాపేట పట్టణ,పరిసర ప్రాంత ప్రజలు ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో హోటల్ బొమ్మరిల్లు గ్రాండ్ నిర్వాహకులు మీలా వంశీ, గార్లపాటి వెంకటరెడ్డి, కేతిరెడ్డి నవీన్ రెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బహుజన సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రైతు బీమా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం....






బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎర్ర రాంబాబు గారి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇచ్చి విలేకరులతో మాట్లాడడం జరిగింది.తెలంగాణలో శ్రమజీవులైన బీసీ ఎస్సీ ఎస్టీ మరియు మైనార్టీల చేతిలో ఉన్న కొద్దిపాటి భూమిని వ్యవసాయం చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగాలలో మార్పులను తీసుకొచ్చి రైతులను ఇబ్బంది పెట్టడం జరుగుతుంది. ఇప్పుడు అవే కాకుండా గత ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రైతుబంధు గాని రైతు బీమా రైతులకు భరోసాగా ఆ పథకాలను అమలు చేయడం జరిగింది.ఇప్పుడున్న పాలక ప్రభుత్వం రైతుబంధు ఇవ్వకపోను, ఆగస్టు 14 నుండి రైతు బీమాను నిలుపుదలను చేయడం జరుగుతుంది.బీసీ ఎస్సీ ఎస్టీ మరియు మైనార్టీ ప్రజలే అత్యధికంగా వ్యవసాయం చేస్తున్నారు అట్లాంటిది ఒక నిరుపేద రైతు చనిపోతే తన కుటుంబానికి అందవలసిన ఓ చిన్న లబ్ధి నీ ప్రభుత్వం లాక్కోవడం హేయమైన చర్య. పాలక ప్రభుత్వం మొన్న కేటాయించడం బడ్జెట్లో వ్యవసాయ క్షేత్రానికి 7.15 శాతమే కేటాయించడం జరిగింది. రైతు బీమా రైతు భరోసా కోసం రైతులు రోడ్డు మీదికి వచ్చి ధర్నా చేయవలసిన పరిస్థితి వచ్చింది.రైతు కుటుంబాలకు అండగా ఉండవలసిన ప్రభుత్వం రైతు కుటుంబాలను అంధకారంలోకి నెట్టివేస్తున్నాయి. తెలంగాణలో చనిపోయిన ప్రతి రైతు బిడ్డకు రైతు బీమా తక్షణమే అమలు చేసి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. లేనియెడల సూర్యాపేట జిల్లా కేంద్రంలో భారీ నిరసనలు ర్యాలీ చేస్తాం రైతులకు న్యాయం జరిగేంతవరకు పోరాటం చేస్తాం. రైతు,రైతు కుటుంబాలను చావు బ్రతుకులను పట్టించుకోని పాలక ప్రభుత్వాన్ని గద్దె దించి బీసీ ఎస్సీ ఎస్టీ మరియు మైనార్టీల రాజస్థాపన చేస్తామని తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఏసుబాబు గారు, అసెంబ్లీ అధ్యక్షులు చెరుకుపల్లి లక్ష్మణ్ గారు, అసెంబ్లీ ఉపాధ్యక్షురాలు ఓర్సు శైలజ గారు, అఖిల్ నవీన్ అజయ్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్ర రాంబాబు
దీస్రా సూర్యాపేట జిల్లా అధ్యక్షులు
9701025246

# పార్టీ చూసి కాదు...




ప్రజల అవసరం చూసి నిర్ణయాలు తీసుకునే నాయకుడు...
కులం, మతం, రాజకీయాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి, ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలనే సంకల్పంతో ప్రజాసేవ అందిస్తున్న మహా గొప్ప నాయకుడు.. మా అభివృద్ధి ప్రదాత మిర్యాలగూడ ముద్దుబిడ్డ మిర్యాలగూడ తలరాతను మార్చిన మహా గొప్ప నాయకుడు మా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (దీూ=) అన్నగారు, ఈయన ఒక దేవుడు రూపంలో వెలిచిన ఒక గొప్ప నాయకుడు.....????????లి
అంజిరెడ్డి యువసేన దీూ= బ్రదర్స్ వీర్లపాలెం

# నిరసన కార్యక్రమం మరియు ధర్నా

ఈరోజు గౌరవనీయులు పెద్దలు మానకొండూర్ మీూా, మరియు తెలంగాణ రాష్ట్ర ూజ డిపార్ట్మెంట్ చైర్మన్ శ్రీ కవ్వంపల్లి సత్యనారాయణ అన్న గారి ఆదేశాల మేరకు, ఈరోజు అసెంబ్లీ ప్రాంగణంలో దళిత జాతి నాయకుడు అయినటువంటి అసెంబ్లీ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారిని అవమానించి బూతులు తిట్టిన దీ=ూ మీూజ తాత మధు గారి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది, మరియు మీూజ పదవి నుండి వెంటనే భర్తరఫ్ చేసి కఠినంగా శిక్షించాలని అయనపై ూజ, ూ, అట్రాసిటీ కేసు నమోదు చేయాలనీ డిమాండ్ చేయడం జరిగింది, దీ=ూ నాయకులు దళితుల పైన చూపిస్తున్న వివక్షకు వారికి గట్టిగా సమాధానం చెబుతామణి హేచ్చరించడం జరిగింది.

భైండ్ల శ్రీనివాస్
చైర్మన్
షెడ్యూల్డ్ క్యాస్ట్ డిపార్ట్మెంట్
ఖైరతాబాద్ జిల్లా





తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్ గారి మాతృమూర్తి దశదిన కర్మ కార్యక్రమం లో పాల్గొని వారి చిత్రపటం కి పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలపడం జరిగింది.. ఈ కార్యక్రమంలో లో హెచ్ బి కాలనీ 4 వ డివిజన్ ప్రెసిడెంట్ సునీత గారు, మల్లాపూర్ 5వ డివిజన్ ప్రెసిడెంట్ సోనీ గారు తదితరులు పాల్గొని నివాళలు అర్పించారు..????.

మీ
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

# కంటతడి పెట్టిన స్పీకర్ గడ్డం ప్రసాద్...





మంత్రి సీతక్క మాట్లాడుతుండగా భావోద్వేగానికి గురైన స్పీకర్..
తన తల్లిని దీ=ూ సభ్యులు అవమానించిన మాటలకి స్పీకర్ కన్నీళ్లు ఆగలేదు.
స్పీకర్‌ను కనడం ఆ తల్లి చేసిన నేరమా?
ఆమెను దూషించడం ద్వారా ఏం సాధించారు?
అణగారిన వర్గాలకు చెందిన వ్యక్తి అత్యున్నత పదవిలో కూర్చుంటే కూడా ఓర్వలేరా?
పదవి మారొచ్చు.. రాజకీయాలు మారొచ్చు..
కానీ ఒక తల్లిని అవమానించే స్థాయికి రాజకీయాలను దిగజార్చడం మాత్రం దారుణం.

# దళిత స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు.. తాతా మధు క్షమాపణ చెప్పాలి

**అశ్వాపురం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో నడిరోడ్డుపై నిరసన**

తెలంగాణ శాసనసభ స్పీకర్‌పై ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత, అవమానకర వ్యాఖ్యలను నిరసిస్తూ అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నడిరోడ్డుపై తీవ్ర నిరసన చేపట్టారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న దళిత స్పీకర్‌ను అవమానించేలా మాట్లాడటం ప్రజాస్వామ్య విలువలను, దళితుల ఆత్మగౌరవాన్ని అవమానించడమేనని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. "దళిత స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాతా మధు వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలి. లేనిపక్షంలో ప్రజాస్వామ్య పద్ధతిలో మరింత ఉధృతంగా ఉద్యమిస్తాం" అని హెచ్చరించారు.స్పీకర్ పదవి ఒక్క వ్యక్తికి సంబంధించినది కాదని, అది తెలంగాణ శాసనసభకు, రాజ్యాంగ వ్యవస్థకు సంబంధించిన అత్యున్నత బాధ్యత అని అన్నారు. అలాంటి పదవిలో ఉన్న వ్యక్తిపై వ్యక్తిగతంగా, కులపరంగా లేదా అవమానకరంగా వ్యాఖ్యలు చేయడం ఏమాత్రం సమర్థనీయం కాదని స్పష్టం చేశారు.దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలను సహించేది లేదని, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ ముందుంటుందని నాయకులు పేర్కొన్నారు. తాతా మధు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, దళిత సమాజానికి మరియు స్పీకర్‌కు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ నిరసనలో అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి రమేష్ బాబు, సీనియర్ నాయకులు ఉసా అనిల్, వేములపల్లి రమేష్, సర్పంచ్ ఎనికి ఉషారాణి, ఉపసర్పంచ్ శీలం సంజీవరెడ్డి, కాక రాములు,తెల్ల వీరభద్రం, లంకెమల్ల కొండలరావు, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్స్ గొల్లపల్లి నరేష్ కుమార్, వేముల విజయ్, జనరల్ సెక్రెటరీ కంటెం నవీన్, బూతం వెంకన్న, రావులపల్లి నరసింహారావు, కోండ్రు



రామచంద్రయ్య, తెల్లం నాగరాజు , తెల్లం వెంకటేశ్వర్లు, గొంది గోపాలకృష్ణ, బెజ్జంకి వెంకటాచారి, బండారు వెంకటేశ్వర్లు, వడ్లకొండ దుర్గారావు, వేముల జగదీష్, చుంచు ప్రదీప్



బొడ్డు సైదులు, వంగూరి మధు,భట్టి వెంకన్న, బొబ్బాల సాయికుమార్, ఎట్టి నరసింహారావు, ఆవుల వెంకన్న, కొమరం పెద గంగరాజు, చిన్న గంగరాజు, మురికిపూడి వెంకటేశ్వర్లు, జాస కోటేశ్వరరావు, కార్యకర్తలు పాల్గొని తాతా మధు వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.





నకిరేకల్
చందుపట్ల గ్రామ మాజీ యంపిటిసి పుట్ట సరిత - సత్యనారాయణ గారి స్వగృహంలో నిర్వహించిన సత్యనారాయణ స్వామి వ్రతం పూజ కార్యక్రమంలో పాల్గొన్న.,
ఉద్దీపణ ఎడ్యుకేషన్, వైస్ చైర్మన్ ప్రజా గాయిని వేముల పుష్పక్క గారు..



నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి మామ గారు మేరెడ్డి కేశవరెడ్డి గారి నివాసానికి రేవంత్ రెడ్డి గారు విచ్చేసారు
ఈ సందర్భంగా పెద్దలు గౌరవనీయులు జానారెడ్డి గారిని మర్యాద పూర్వకంగా కలుసుకొని పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం కుటుంబ సభ్యులందరిని ఆప్యాయంగా పలకరించారు

# అత్యవసర పిలుపు టీపీసీసీ ఎస్సీ సెల్

ఈరోజు అసెంబ్లీ ఆవరణలో గౌరవ శాసనసభ స్పీకర్, దళిత నాయకుడు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారి పట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలు, దుర్భాషలాడిన తీరు తీవ్రంగా ఖండించదగినది.ఈ నేపథ్యంలో గౌరవ టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ మరియు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ వైఖరిని నిరసిస్తూ భారీ నిరసన కార్యక్రమం నిర్వహించనున్నాము.
నిరసన కార్యక్రమం:
కేసీఆర్ ఫార్మ్‌హౌస్, ఎర్రవెల్లి గ్రామం, గజ్వేల్ నియోజకవర్గం
హాజరు సమయం: రేపు ఉదయం 10:00 గంటలకు
నిరసన కార్యక్రమం: ఉదయం 11:00 గంటలకు
ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన సోదరులు, టీపీసీసీ ఎస్సీ సెల్ నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా ఉదయం 10:00 గంటలకు హాజరు కావాలి.
ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని తమ వ్యక్తిగత బాధ్యతగా తీసుకుని, తమతో పాటు పెద్ద సంఖ్యలో ఎస్సీ సోదరులను తీసుకువచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.
దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచే ఏ చర్యనైనా సహించేది లేదు.
దళితుల గౌరవం -- సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుంది.
డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారి ఆదేశాలతో
టీపీసీసీ ఎస్సీ సెల్
గాంధీ భవన్, హైదరాబాద్






# పురాతన శివాలయంలో వై. శేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు

ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తా ..వై. శేఖర్ రెడ్డి





నల్లగొండ,అన్వేషనేత్రం:

కనగల్ మండలం జి.యడవల్లి గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ సదా సాంబశివ ఆలయాన్ని నల్లగొండ జిల్లా డీఆర్డీఓ పీడీ వై. శేఖర్ రెడ్డి సతీసమేతంగా దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ పూజారి మహంకాళి రమేష్ శర్మ, గ్రామ సర్పంచ్ పర్సనబోయిన వెంకటేశం ఆధ్వర్యంలో శేఖర్ రెడ్డి దంపతులకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు.అనంతరం శేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ పూజారి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా వై.శేఖర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ సదా సాంబశివ ఆలయానికి అవసరమైన సదుపాయాల కల్పన, ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చిన శేఖర్ రెడ్డి దంపతులకు గ్రామ సర్పంచ్, ఆలయ పూజారి, భక్తులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పర్సనబోయిన వెంకటేశం, గ్రామ కార్యదర్శి చిత్రం రమేష్,ఆలయ పూజారి మహంకాళి రమేష్ శర్మ, జి.యడవల్లి ఫీల్డ్ అసిస్టెంట్ దొంతరపోయిన వెంకటేశం,వై. శ్రీనివాస్ రెడ్డి,పోలే ఉమాపతి, జోగు కృష్ణకుమార్,కర్నాటి సత్తయ్య, గౌని నరేష్, పర్సనబోయిన రాంబాబు పాల్గొన్నారు.

# రాష్ట్రం లో కొత్తగా మరో 54 అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు..

తొలిదశలో ఇప్పటికే 65 ఐటీఐలను ఏటీసీలు గా ఉన్నతీ కరణ




రెండో దశలో మరో 54 ఏటీసీలకు ప్రభుత్వం అనుమతి.
మొత్తం 119 ఏటిసిలతో ప్రతి నియోజకవర్గం కి ఒక కేంద్రం
గ్రామీణ ప్రాంతాల యువతకు అత్యాధునిక టెక్నాలజీ కోర్సులు
మీ
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

# కంటతడి పెట్టిన స్పీకర్ గడ్డం ప్రసాద్

అన్వేషనేత్రం,హైదరాబాద్ :

స్పీకర్ ను శాసనసభ సమావేశంలో బి ఆర్ ఎస్ పార్టీ శాసనసభ్యులు స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం చాలా విడ్డూరం...?బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దళితులను దగా చేసిందని అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి ముఖ్యమంత్రిగా దళితుడిని నియమిస్తానని, ప్రతి దళిత కుటుంబానికి మూడెకరాల భూమి ఇస్తానని హామీలు ఇచ్చి దళితుల్ని మోసం చేసిన కెసిఆర్. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



దళిత, బడుగు బలహీన వర్గాల వారికి సముచిత స్థానం కల్పించారని అందులో భాగంగానే దళిత జాతికి చెందిన స్పీకర్ గా గడ్డం ప్రసాద్ కు అవకాశం కల్పించింది కాంగ్రెస్ .దళిత జాతికి చెందిన వ్యక్తి స్పీకర్ గా ఉండడాన్ని జీర్ణించుకోలేని బిఆర్ఎస్ పార్టీ నాయకులు.మంత్రి సీతక్క మాట్లాడుతుండగా భావోద్వేగానికి గురైన స్పీకర్ స్పీకర్ తల్లిని బిఆర్ఎస్ సభ్యులు దూషించినందుకు ఆ తల్లి ఆత్మ ఎంత క్షోభిస్తుందో ...? స్పీకర్ను కనడమే ఆ తల్లి చేసిన నేరమా...?అణగారినవర్గాలు అత్యున్నత పదవుల్లో కూర్చుంటే చూస్తూ ఊరుకోలేరా... తెలంగాణ సమాజం తలదించుకునే పరిస్థితి ఏర్పడ్డది.

# మహేష్ గౌడ్ కు ఆర్థిక శుభాకాంక్షలు.. చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి



అన్వేషనేత్రం, హైదరాబాద్ :

తెలంగాణ ప్రదేశ్ టీపీసీసీ అధ్యక్షునిగా రెండు సంవత్సరాల పదవి కాలం విజయవంతం గా పూర్తి చేసుకుని తెలంగాణ రాష్ట్ర ప్రజల మన్నుదండులు, ఆదరాభిమానాలు పొందుతూ కాంగ్రెస్ మహిళ నాయకత్వంన్నీ ప్రోహహిస్తూ.కాంగ్రెస్ పార్టీ బలోపేతం లో కీలక పాత్ర పోషిస్తున్న గౌరవ శాసనమండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి హృదయపూర్వక అభినందనలు.. మీ రాజకీయ జీవితం ఇంక మరి ఎన్నో ఉన్నత స్థాయి పదవులు అధిరోహించి ప్రజలకు మరింత సేవలు అందించాలని మనసు పూర్తిగా కోరుకుంటున్నాను
మీ
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి ..
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

# ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులకు తెలియజేయునది.

ఈరోజు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్న సందర్భంగా ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు నల్లబ్యాడ్జీలు ధరించి అసెంబ్లీలోకి దూసుకెల్లడానికి ప్రయత్నిస్తుండగా అడ్డుకున్నటువంటి పోలీసు వారిపై దౌర్జన్యం చేస్తూ గౌరవ సభాపతి గారిని స్పీకర్ గాడు ఏ లంజా కొడుకు ఇచ్చాడు రా మీకు ఈ అధికారాలని మాట్లాడిన బిఆర్ఎస్




ఎమ్మెల్సీ తాత మధు పై వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అదేవిధంగా శాసనమండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలని బాధ్యత గల ఎమ్మెల్సీ పదవిలో కొనసాగుతున్న నాయకుడు ప్రజాస్వామ్యం తలదించుకునే విధంగా మాట్లాడిన విధానాలను ఖండిస్తూ బిఆర్ఎస్ ఆది నాయకులు కెసిఆర్ కేటీర్ లు పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని రేపు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని కోరుతున్నాము.

ఇట్లు
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు
మేడి పాపయ్య మాదిగ.
రాష్ట్ర అధ్యక్షులు కేదాసి మోహన్ మాదిగ మాదిగ. రిజర్వేషన్ పోరాట సమితి తెలంగాణ

# నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం విలేకరుల సమావేశం నిర్వహించారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...
నిన్న నకిరేకల్ పట్టణంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా వికాస సభకు వేలాది సంఖ్యలో ప్రజలు తరలివచ్చి, రాష్ట్ర ప్రభుత్వ వెయ్యి రోజుల ప్రజాపాలనకు తమ సంపూర్ణ మద్దతు తెలియజేశారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు లక్ష్యాలుగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. సభను విజయవంతం చేసిన ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నకిరేకల్ కు ముఖ్యమంత్రి ఇచ్చిన వరాలు – చేసిన శంకుస్థాపనలు మొత్తం రూ.339 కోట్లురూ.32 కోట్లతో 100 పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రారంభోత్సవం
రూ.200 కోట్లతోలి – యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం
రూ.45.60 కోట్లతోలి – రోడ్ల నిర్మాణ పనులు
రూ.17.50 కోట్లతోలి – నకిరేకల్ పట్టణ రోడ్ల నిర్మాణం
రూ.12 కోట్లతో – నకిరేకల్, చిట్యాల మున్సిపాలిటీ కార్యాలయాల నిర్మాణం
రూ.20 కోట్లతోలి – ప్రభుత్వ కార్యాలయాల సముదాయ నిర్మాణం
రూ.9.85 కోట్లతోలి – తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణం
రూ.1.10 కోట్లతోలి – ఎక్సైజ్ కార్యాలయ నిర్మాణం
రూ.90 లక్షలతోలి – వెటర్నరీ ఆసుపత్రి నిర్మాణం
రూ.127 కోట్లలి చెక్కును మహిళా సంఘాల అభివృద్ధి కోసం అందజేత
ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు:

ఆసిఫ్ నగర్ కెనాల్ ద్వారా సుమారు 60 చెరువులు నిండేలా చర్యలు తీసుకుంటామని, అందుకు అవసరమైన నిధులను మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని పేర్కొన్నారు. నకిరేకల్ నుండి తిప్పర్తి వరకు రోడ్డు అభివృద్ధి, కట్టంగూర్ నుండి నల్లగొండ వరకు రోడ్డు అభివృద్ధి, అలాగే కట్టంగూర్ పట్టణంలో అండర్ పాస్



నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

నకిరేకల్ పట్టణంలోని మినీ స్టేడియం అభివృద్ధికి రూ.10 కోట్ల నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అలాగే చెరువుగట్టు ఆలయ అభివృద్ధికి కూడా త్వరలో ప్రత్యేక చర్యలు చేపడతామని పేర్కొన్నారు. వెయ్యి రోజుల ప్రజాపాలనలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ, సన్నబియ్యం అందజేత, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాల ద్వారా ప్రజలకు అండగా నిలిచామని తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ ప్రధాన ధ్యేయమని, అలాగే నియోజకవర్గానికి ఇంజనీరింగ్ కళాశాలను మంజూరు చేయాలని ముఖ్యమంత్రి గారిని కోరినట్లు తెలిపారు. ఈ సమావేశంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

శాసనసభ స్పీకర్‌పై బీఆర్ఎస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు తీవ్రంగా ఖండించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ...
నేడు యావత్ తెలంగాణ సమాజంతో పాటు ముఖ్యంగా దళిత సమాజం బాధతో అసెంబ్లీ వైపు చూస్తోందని అన్నారు.గత పది సంవత్సరాల పాలనలో దళితులకు తీవ్ర అన్యాయం జరిగిందని విమర్శించారు. గతంలో శ్రీ భట్టి విక్రమార్క గారు ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో కూడా




ఆయనను అవమానించారని గుర్తు చేశారు.ప్రస్తుతం ఒక కుట్ర ప్రకారమే గౌరవ స్పీకర్‌ను అవమానించే ప్రయత్నాలు జరుగుతున్నాయని మండిపడ్డారు. జగదీష్ రెడ్డి నుంచి తాతా మధు వరకు పలువురు నాయకులు స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దళితుల పట్ల బీఆర్ఎస్ పార్టీకి ఉన్న వైఖరి అద్దంపడుతుందని అన్నారు.దళిత వ్యతిరేక పార్టీగా బీఆర్ఎస్ వ్యవహరిస్తోందని విమర్శించారు. స్పీకర్‌పై చేస్తున్న దుర్భాషలు చూస్తుంటే మనసు కలచివేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.చట్టానికి ఎవరూ అతీతులు కాదని, స్పీకర్‌ను అవమానించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకొని దోషులుగా నిలబెట్టాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ అసెంబ్లీకి రారని, ప్రజా సమస్యలపై చర్చ జరగకుండా బీఆర్ఎస్ అడ్డంకులు సృష్టిస్తోందని ఆరోపించారు.తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి 1000 రోజులైన సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అసెంబ్లీలో చర్చ జరుగుతోందని తెలిపారు.ప్రజల ఆస్తులు, భూములు, ఇసుకతో పాటు మనుషుల జీవితాలను కూడా గత పాలనలో దోచుకున్నారని విమర్శించారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ప్రభుత్వ విప్ శ్రీ వేముల వీరేశం గారు స్పష్టం చేశారు.






నకిరేకల్ మండలం మార్రూర్ గ్రామానికి చెందిన కొండేటి వెంకటమ్మ – రాములు గారి నూతన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వెంకటమ్మ – రాములు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... ప్రజల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని పేర్కొన్నారు





RNI.No. TELTEL/2010/32434
అన్వేష నేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

## ఆట



# అంతర్జాతీయ క్రికెట్ స్మృతి మంధాన రికార్డులు

భారత మహిళల క్రికెట్ స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన .. ఆసియాకప్ 2026లో సెంచరీతో అంతర్జాతీయ క్రికెట్‌లో రికార్డుల బూజు దులిపేసింది. ఎన్నో ఏళ్లుగా చెక్కుచెదరకుండా ఉన్న రికార్డులను ఆమె తన ఒక్క ఇన్నింగ్స్‌తో బ్రేక్ చేసింది. దుబాయ్ వేదికగా హాంకాంగ్‌తో జరిగిన మహిళల ఆసియా కప్ 2026 మ్యాచ్‌లో 124 పరుగులు చేసింది మంధాన. దీంతో భారత మాజీ సారథి మిథాలీ రాజ్ పేరిట ఉన్న అత్యధిక పరుగుల రికార్డును అధిగమించింది. మిథాలీ అంతర్జాతీయ క్రికెట్‌లో సాధించిన 10,868 పరుగుల మైలురాయిని దాటి, ప్రస్తుతం 10,880 పరుగులతో ప్రపంచంలోనే అత్యధిక పరుగులు చేసిన మహిళా క్రికెటర్‌గా అగ్రస్థానంలో నిలిచింది.కేవలం పరుగుల రికార్డే కాకుండా, అంతర్జాతీయ మహిళల క్రికెట్‌లో అత్యధిక సెంచరీల రికార్డును కూడా స్మృతి మంధాన తన ఖాతాలో వేసుకుంది. హాంకాంగ్‌తో సెంచరీతో తన శతకాల సంఖ్యను మంధాన 18కి పెంచుకుంది. ఈ క్రమంలోనే ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మెగ్ లాన్నింగ్ (17 సెంచరీలు)ను అధిగమించి అగ్రస్థానంలో నిలిచింది. మహిళల క్రికెట్‌లో పదివేల పరుగుల క్లబ్‌లో ఉన్న సూజీ బేట్స్, చార్లెట్ ఎడ్వర్డ్స్, స్టెఫానీ టైలర్ వంటి క్రికెటర్ల సరసన నిలిచిన మంధాన, అత్యంత వేగంగా ఈ ఘనత సాధించి భారత్ గర్వపడేలా చేసింది. అంతేకాకుండా మహిళల టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 4 వేర్వేరు క్యాలెండర్ సంవత్సరాలలో 500కు పైగా పరుగులు సాధించిన తొలి క్రికెటర్‌గా మంధాన నిలిచింది. 2026కు ముందు, ఆమె 2018, 2022, 2024 సంవత్సరాలలో ఈ మైలురాయిని అధిగమించింది.




# మంధానకు ఇంకెప్పుడు కెప్టెన్సీ ఇస్తారు?:

మహిళల ఆసియా కప్‌లో హాంకాంగ్‌పై 124 పరుగులతో చెలరేగి అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా స్మృతి మంధాన నిలిచింది. ఈ రికార్డుల పర్వం వేళ భారత మహిళల క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ డయానా ఎడుల్జీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వైస్ కెప్టెన్‌గా ఉన్న 30 ఏళ్ల స్మృతి మంధానను తక్షణమే టెస్టులు, వన్డేలు, టీ20లు అనే తేడా లేకుండా మూడు ఫార్మాట్లలోనూ భారత జట్టుకు పూర్తిస్థాయి కెప్టెన్‌గా ప్రకటించాలని అమితా శర్మ నేతృత్వంలోని జాతీయ ఎంపిక కమిటీని కోరారు. ప్రస్తుత సారథి హర్మన్‌ప్రీత్ కౌర్‌ను జట్టు నుంచి తొలగించాలని తాను అనడం లేదని, కానీ ఆమె వయసు ఇప్పటికే 37 ఏళ్లకు చేరిందని డయానా గుర్తు చేశారు. హర్మన్ నుంచి కెప్టెన్సీ ఒత్తిడిని తొలగిస్తే ఆమె స్వేచ్ఛగా బ్యాటింగ్ చేసి మిడిల్ ఆర్డర్‌లో పరుగులు సాధించగలదని అభిప్రాయపడ్డారు. “మనం ప్రతిసారీ ఓపెనర్లపైనే ఆధారపడలేం కదా. మిడిల్ ఆర్డర్‌లో హర్మన్ ఫామ్ జట్టు విజయాలకు ఎంతో ముఖ్యం. అందుకే స్మృతికి కెప్టెన్సీ ఇచ్చి, హర్మన్‌ను సీనియర్ ప్లేయర్‌గా కొనసాగించాలి” అని డయానా విశ్లేషించారు. ప్రస్తుతం స్మృతి మంధాన మంచి ఫామ్‌తో పాటు పూర్తి ఆత్మవిశ్వాసంతో ఉందని, నాయకత్వ బాధ్యతలు చేపట్టడానికి ఇది సరైన సమయమని డయానా పేర్కొన్నారు. స్మృతి సుదీర్ఘకాలం కెప్టెన్‌గా ఉండే అవకాశం ఉంటుందని, ఆమెకు డిప్యూటీగా జెమీమా రోడ్రిగ్స్ లేదా షఫాలీ వర్మలను వైస్ కెప్టెన్లుగా నియమించి భవిష్యత్ సారథులుగా తీర్చిదిద్దవచ్చని సూచించారు. కనీసం పరిమిత ఓవర్ల క్రికెట్‌లోనైనా స్మృతికి కెప్టెన్సీ ఇచ్చి, టెస్టుల్లో హర్మన్‌ను కొనసాగించినా పర్లేదని ఆమె అభిప్రాయపడ్డారు. కాగా, కెప్టెన్సీకి తాను సిద్ధంగానే ఉన్నానని స్మృతి ఇప్పటికే ప్రకటించడం గమనార్హం. మరోవైపు మిథాలీ రాజ్ ఆల్‌టైమ్ పరుగుల రికార్డును మంధాన అధిగమించడంపై మిథాలీ కూడా సోషల్ మీడియా వేదికగా స్పందించారు. “ఒక సాధారణ క్రీడాకారిణిగా కెరీర్ ప్రారంభించి అత్యుత్తమ బ్యాటర్లలో ఒకరిగా స్మృతి ఎదిగిన తీరును చూశా. నా రికార్డును దాటి అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు సాధించిన మహిళా క్రికెటర్‌గా ఆమె నిలవడం సంతోషంగా ఉంది” అని మిథాలీ పోస్ట్ చేశారు.

# మహిళల ఆసియాకప్‌లో భారత్ జోరు..

మహిళల ఆసియాకప్ 2026లో భారత్ వరుసగా రెండో విజయం సాధించింది. గురువారం దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచులో హాంకాంగ్‌ను 137 పరుగుల తేడాతో చిత్తు చేసింది. భారత ఓపెనర్ స్మృతి మంధాన రికార్డు సెంచరీతో టీమిండియా ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 193/5 రన్స్ చేసింది. అనంతరం హాంకాంగ్‌ను 56 పరుగులకు ఆలౌట్ చేసింది. దీంతో గ్రూప్-ఏలో అగ్రస్థానంలో నిలిచింది. తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఓపెనర్లు మంధాన, షఫాలీ వర్మ (28) శుభారంభం అందించారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు వేగంగా పరుగులు జోడించి జట్టుకు బలమైన పునాది వేశారు. 8 ఓవర్లలో 74 పరుగులు జోడించారు. షఫాలీ అవుటైన తర్వాత కూడా మంధాన తన దాడిని కొనసాగించింది. ఎడాపెడా ఫోర్లు, సిక్సర్లతో మంధాన స్కోరు బోర్డును పరుగులు పెట్టించింది. హాంకాంగ్ బౌలర్లను ఊచకోత కోస్తూ.. ఆమె కేవలం 64 బంతుల్లో 14 ఫోర్లు, 7 సిక్సర్లతో 124 పరుగులు చేసింది. ఆరంభంలో కాస్త నిలకడగా ఆడినా, కుదురుకున్నాక హ్యాట్రిక్ సిక్సర్లు బాది స్కోరు బోర్డును పరుగులు పెట్టించింది. మంధాన రాణించినా మిగతా బ్యాటర్లు పెద్ద స్కోర్లు చేయలేకపోయారు. ప్రతికా రావల్ (10), రిచా ఘోష్ (11), హర్మన్ ప్రీత్ కౌర్ (10) విఫలమయ్యారు. దీంతో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 193 పరుగుల భారీ స్కోరు సాధించింది. 194 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన హాంకాంగ్ జట్టుకు భారత బౌలర్లు చుక్కలు చూపించారు. నందిని శర్మ ఆరంభంలోనే వికెట్ తీసి హాంకాంగ్ పతనాన్ని ప్రారంభించింది. ఆ తర్వాత స్పిన్ ఆల్‌రౌండర్ దీప్తి శర్మ, ప్రేమా రావత్, శ్రీ చరణిలు వరుస వికెట్లతో విరుచుకుపడటంతో హాంకాంగ్ కోలుకోలేకపోయింది. కేవలం 36 పరుగులకే 4 వికెట్లు కోల్పోయిన ఆ జట్టు, చివరి ఆరు వికెట్లను కేవలం 18 బంతుల వ్యవధిలోనే కోల్పోయి 16.2 ఓవరలలో 56 పరుగులకే ఆలౌటైంది. భారత్ 137 పరుగుల తేడాతో విజయాన్ని నమోదు చేసింది. భారత బౌలర్లలో దీప్తి శర్మ అత్యుత్తమంగా రాణించి కేవలం 9 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టింది. ఆమెకు తోడుగా నందిని శర్మ (2/6), ప్రేమా రావత్ (2/12), శ్రీ చరణి (2/16) తలో రెండు వికెట్లు తీసి హాంకాంగ్ పతనాన్ని శాసించారు. ఈ విజయంతో భారత జట్టు గ్రూప్-ఏలో అగ్రస్థానాన్ని పదిలం చేసుకుంది. ఈ టోర్నీలో తమ తదుపరి మ్యాచులో భారత్.. సెప్టెంబర్ 5న పాకిస్థాన్‌తో తలపడనుంది.

RNI.No. TELTEL/2010/32434
అన్వేష నేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA




# ‘ఆర్‌సీ 17’కి అంతా సిద్ధం?

బుచ్చిబాబు సానా దర్శకత్వంలో వచ్చిన ‘పెద్ది’ చిత్రం రూ. 400 కోట్లకు పైగా వసూళ్లతో అఖండ విజయం సాధించిన జోష్‌లో ఉన్న గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, తన తదుపరి ప్రాజెక్టును పట్టాలెక్కించేందుకు సిద్ధమయ్యారు. ‘రంగస్థలం’ వంటి చారిత్రాత్మక ఇండస్ట్రీ హిట్ తర్వాత క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కలయికలో రానున్న ‘=జ17’ ముహూర్తపు వేడుకలను రాబోయే దసరా పండుగ సందర్భంగా నిర్వహించి, నవంబర్ నుంచి మైత్రీ మూవీ మేకర్స్ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించనుంది.ఈ చిత్రంలో హీరోయిన్‌గా రష్మిక మందానా, రుక్మిణి వసంత్‌ల పేర్లు పరిశీలనలో ఉన్నాయి. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా ‘ఉప్పెన’ ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపుదిద్దుకున్న రూటెడ్ స్పోర్ట్స్ డ్రామా ‘పెద్ది’ ఇటీవలే బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన విజయాన్ని అందుకుంది. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా, శివ రాజ్‌కుమార్, జగపతి బాబు కీలక పాత్రల్లో మెరిసిన ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఎ.ఆర్. రెహమాన్ అందించిన స్వరాలు ప్రాణంగా నిలిచాయి. ప్రపంచవ్యాప్తంగా రూ. 400 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను కొల్లగొట్టి ‘పెద్ది’ చరణ్ కెరీర్లోనే సోలో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఈ భారీ విజయం అందించిన జోష్‌తో ఉన్న రామ్ చరణ్ తన నెక్స్ట్ ప్రాజెక్టును పట్టాలెక్కించేందుకు సిద్ధమవుతున్నారు. గతంలో సుకుమార్- రామ్‌చరణ్ కాంబినేషన్లో వచ్చిన ‘రంగస్థలం’ బాక్సాఫీస్ వద్ద ఎన్ని రికార్డుల్ని క్రియేట్ చేసిందో తెలిసిందే. చిట్టిబాబు పాత్రలో రామ్ చరణ్ ఒదిగిపోయిన తీరు, సుకుమార్ అద్భుత దర్శకత్వ ప్రతిభ వెండితెరపై ఒక క్లాసిక్‌గా నిలిచాయి. ఆ ఇండస్ట్రీ హిట్ తర్వాత వీరిద్దరి కలయికలో రానున్న క్రేజీ ప్రాజెక్ట్ ‘=జ17’పై మొదటి నుంచే భారీ హైప్ నెలకొంది. అయితే ‘పెద్ది’ షూటింగ్ సమయంలో చరణ్ చేతికి గాయం కావడం, శస్త్రచికిత్స తర్వాత వైద్యుల సలహాతో విశ్రాంతి తీసుకోవడంతో ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు మొదలవుతుందా అని అభిమానుల్లో ఉత్కంఠ నెలకొంది. తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం ఈ ఎదురుచూపులకు తెరపడనుంది. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. ఇప్పటికే ప్రీ-ప్రొడక్షన్ వ్యవహారాలన్నీ ముగింపు దశకు చేరుకున్నాయి. రాబోయే దసరా పండుగ శుభదినాన ఈ సినిమా ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. అనంతరం నవంబర్ మొదటి వారం నుంచే రెగ్యులర్ షూటింగ్ నిరవధికంగా జరపాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ‘రంగస్థలం’లో చరణ్‌ని గ్రామీణ యువకుడిగా, ‘పుష్ప’లో అల్లు అర్జున్‌ను మాస్ అవతారంలో చూపించిన సుకుమార్.. ‘=జ17’ కోసం పూర్తి భిన్నమైన పంథాను ఎంచుకున్నారు. ఈసారి పూర్తి అర్బన్ బ్యాక్‌డ్రాప్‌లో, సరికొత్త స్టైలిష్ కాన్సెప్ట్‌తో కథను మలిచారు. ఈ పాత్ర స్వభావానికి అనుగుణంగా చరణ్ తన రూపురేఖలను పూర్తిగా మార్చుకోనున్నారు. ‘పెద్ది’ సినిమాలో పవర్‌ఫుల్ ఫిజిక్‌తో కనిపించిన ఆయన, ఈ సినిమా కోసం సుమారు 15 కిలోల వరకు బరువు తగ్గి, ఎంతో స్లిమ్‌గా, క్లాసీగా కనిపించబోతున్నారట. చరణ్ కెరీర్‌లోనే ఇది మోస్ట్ పవర్‌ఫుల్ మేకోవర్‌గా నిలుస్తుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో రామ్ చరణ్ సరసన హీరోయిన్‌గా నటించేందుకు నేషనల్ క్రష్ రష్మిక మందానా, రుక్మిణి వసంత్‌ల పేర్లను పరిశీలిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది.

# నోరుపారేసుకున్న నటి కస్తూరి

కొందరు సెలబ్రిటీలు ఏం మాట్లాడినా, ఏం చేసినా ఖచ్చితంగా వివాదాస్పదం అవుతుంది. ఈ కోవలోకే వస్తారు తమిళ నటి కస్తూరి శంకర్. మనసులో ఎలాంటి భావం ఉన్నా ఉన్నది ఉన్నట్లు ముఖం మీద చెప్పడంతో ఈమె ముందు వరుసలో ఉంటారు. తొలి నుంచి డేరింగ్ అండ్ డాషింగ్ బిహేవియర్‌తో ఏరికోరి వివాదాల్లో చిక్కుకున్నారు కస్తూరి. సినీరంగంలో మహిళలపై వేధింపులు, క్యాస్టింగ్ కౌచ్‌తో పాటు తమిళనాడులో ఉంటున్న తెలుగువారిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసి జైలుకు కూడా వెళ్లొచ్చారు. ఆ తర్వాత కాస్త సైలెంట్ అయినప్పటికీ తిరిగి యాక్టీవ్ అయ్యారు. తాజాగా ఓ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రస్తుతం హీరో పాత్రలను చూపిస్తున్న విధానంపై కస్తూరి శంకర్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 1991లో ఆతా ఉన్ కోయిలే సినిమా ద్వారా ఇండస్ట్రీలో అడుగుపెట్టిన ఆమె.. మూడున్నర దశాబ్దాల కెరీర్‌లో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో వందకు పైగా చిత్రాల్లో నటించారు. నిప్పు రవ్వ, గాడ్ ఫాదర్, సొగ్గాడి పెళ్లాం, మెరుపు, చిలక్కొట్టుడు, అన్నమయ్య, మా ఆయన బంగారం, ఆకాశ వీధిలో, డాన్ శీను, శమంతకమణి, సింబా వంటి సినిమాలతో తెలుగువారిని పలకరించారు. కెరీర్ పీక్స్‌లో ఉండగానే పెళ్లి చేసుకున్న కస్తూరి ఆ తర్వాత తన కెరీర్‌కు కొన్నాళ్లు బ్రేక్ ఇచ్చి ఫ్యామిలీ, పిల్లల కోసం అంకితమయ్యారు. ఇటీవల సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసిన కస్తూరి.. క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా మారిపోయారు. సినిమాలే కాదు బుల్లితెరపైనా ఎంట్రీ ఇచ్చి ప్రేక్షకులను అలరిస్తున్నారు. తెలుగులో ఆమె నటించిన గృహలక్ష్మి సీరియల్.. ప్రేక్షకులకు కస్తూరిని దగ్గర చేసింది. ప్రస్తుతం ధర్మస్థల నియోజకవర్గం అనే తెలుగు మూవీలో కస్తూరి శంకర్ నటించారు. ఇందులో నెగిటివ్ షేడ్స్ ఉన్న రోల్‌లో కస్తూరి నటించినట్లుగా వార్తలు వస్తున్నాయి. మూవింగ్ డ్రీమ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, పీవీఆర్ ఐనాక్స్ పిక్చర్స్ బ్యానర్‌పై మేరుం భాస్కర్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సుమన్, సాయికుమార్, నటరాజ్, రాయంచ కొక్కుర, వరుణ్ సందేశ్, వితికా షేరులు ఈ సినిమాలో కీలకపాత్రలు పోషించారు. జై జ్ఞాన ప్రభ తోట దర్శకత్వం వహించారు. సెప్టెంబర్ 4న ధర్మస్థల నియోజకవర్గం మూవీ వరల్డ్ వైడ్‌గా విడుదలైంది. ఈ సినిమా ప్రమోషన్స్ కార్యక్రమాల్లో భాగంగా చిత్ర యూనిట్ ఓ ఛానెల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చింది. ఈ సందర్భంగా కస్తూరి మాట్లాడారు. ఈ మధ్యకాలంలో అన్ని రకాల సినిమాలు వస్తున్నాయి. సినిమాను సినిమాగానే చూడాలని ఒకపక్క ఉంది. తెలుగు సినిమాలు చూస్తూ పెరిగిన దానిని, మాయాబజార్.. కృష్ణార్జున యుద్ధం, ప్రేమాభిషేకం లాంటి సినిమాలు చేసి పెరిగాను. అప్పుడు చూస్తే తెలుగు సినిమాల్లో హీరోలంటే దేవుడు.. దేవుడి అవతారాలు కనిపించేవి.




Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434